# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 358 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, శుక్రవారం 13-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





**ఎవరైనా తప్పు చేసి ఉంటే సీబీఐ చూసుకుంటుంది**



**మహదేవప్ప ఆత్మహత్యలో చట్టం తన పని తాను చేసుకుపోతుంది**

## ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర సన్నివేశం.. పవన్ ఛాంబర్లో బాలయ్య



- ఉప ముఖ్యమంత్రి ఛాంబర్‌లో పవన్ కల్యాణ్‌తో మర్యాదపూర్వక భేటీ
- పవన్ కల్యాణ్‌తో మొదట బాలకృష్ణ, ఆ తర్వాత నాగబాబు సమావేశం
- గిద్దలూరు నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వినతిపత్రం అందజేత

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు రెండోరోజు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీలో ఆసక్తికర మిగతా 2లో

## ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు నిరూపిస్తే
# ఏ చర్చకైనా సిద్ధం

**భూ కేటాయింపులపై మండలిలో వాడి - వేడి చర్చ..**

**విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూములిచ్చాం**

విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని వైసీపీకి హితవు

పారిశ్రామికవేత్తల నుంచి కప్ టీ, కేక్ తప్ప ఏమీ తీసుకోలేదని వెల్లడి

"నాపై విమర్శలు చేయాలనుకుంటే ఒక్క విషయంలో చేయవచ్చు. టాటా సన్స్ ఛైర్మన్‌ను కలిసినప్పుడు ఆయన బాంబే హౌస్‌లో ఒక కప్పు టీ ఇచ్చారు. దావోస్‌లో నా పుట్టినరోజున కాగ్నిజెంట్ వారు ఒక కేక్ ఇచ్చారు.

అంతకుమించి మేం లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక కప్పు టీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ చర్చకైనా సిద్ధం" అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వైసీపీకి సవాల్ విసిరారు.

పరిశ్రమలకు భూముల కేటాయింపుల్లో ఎలాంటి అవినీతికి తావులేదని, తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉద్యోగాలు కల్పించడమేనని ఆయన స్పష్టం చేశారు.

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలకు 99 పైసలకే భూముల కేటాయింపు అంశంపై వాడీవేడి చర్చ జరిగింది.



టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు మాత్రమే ఈ ధరకు భూములు ఇచ్చామన్నారు.

గత 20 నెలల్లో ప్రభుత్వం కేటాయించిన భూములు, కుదుర్చుకున్న ఒప్పందాలు (ఎంవోయూలు), వాటి ధరల వివరాలపై వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు ప్రశ్నలు లేవనెత్తారు. "నాపై విమర్శలు చేయాలనుకుంటే

## వైఫల్యాలపై నిలదీస్తాం.. అన్యాయాన్ని ప్రశ్నిస్తాం



- అసెంబ్లీలో ప్రశ్నిస్తామనే కారణంగా తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వటం లేదని.. ప్రతిపక్ష హోదా ఇవ్వటానికి ప్రభుత్వం భయపడుతోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు.
- ప్రజల గొంతును వినిపిస్తే ప్రభుత్వం తట్టుకోలేకపోతోందన్నారు.

అసెంబ్లీలో ప్రశ్నిస్తామనే కారణంగా తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వటం లేదని.. ప్రతిపక్ష హోదా మిగతా 2లో

## వైట్‌హౌస్‌లో ట్రంప్-నెతన్యాహు కీలక భేటీ



ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అగ్ర రాజ్యంలో పర్యటన ఆసక్తి రేపుతోంది.

ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అగ్ర రాజ్యంలో పర్యటన ఆసక్తి రేపుతోంది. వైట్‌హౌస్‌లో 3 గంటల పాటు ట్రంప్-నెతన్యాహు రహస్యంగా సమావేశం అయ్యారు.ఇక ఇద్దరి సమావేశం తర్వాత ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో మిగతా 2లో

## 260 కంపెనీలతో భారత్‌కు బ్రెజిల్ అధ్యక్షుడు



బ్రెజిల్ ప్రెసిడెంట్ లూలా డ సిల్వా భారత పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బ్రెజిల్ ప్రెసిడెంట్ లూలా డ సిల్వా భారత పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏకంగా 260 కంపెనీలకు చెందిన డెలిగేషన్‌తో ఆయన మిగతా 2లో

## బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!



- ఏపీ శాసనమండలిలో సంక్షేమ పథకాలపై తీవ్ర వాగ్వాదం
- ప్రభుత్వ వాదనలు అబద్ధమని, నిరూపిస్తే క్షమాపణ చెబుతానని బొత్స సవాల్
- బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి ప్రతిసవాల్
- అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం
- పింఛన్ల తొలగింపు ఆరోపణలపై వివరణ ఇచ్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు గురువారం అధికార, మిగతా 2లో

## వ్యక్తిగత కక్షలు వద్దు..
# సబ్జెక్ట్‌తోనే సభకు రావాలి

**ప్రజలకు జవాబుదారీతనం ఉండాలి**

**మతసామరస్యం అవసరం**

**20 నెలల పాలనలో సాధించిన విజయాలను వివరించిన సీఎం**

**విధ్వంసం నుంచి వికాసం వైపు పురోగతి సాధించాం**

**60 ప్రధాన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల జాబితా విడుదల**

20 నెలల పాలన.. 60 విజయాలు.. ప్రజలకు వివరించండి: కూటమి నేతలకు జాబితా ఇచ్చిన సీఎం చంద్రబాబు

ఎన్డీఏ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు సమావేశం

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు పిలుపు

వ్యక్తిగత కక్షల ప్రస్తావనకు అసెంబ్లీని వేదికగా మార్చవద్దని కూటమి ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు.

జరిగిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సభకు పూర్తిస్థాయిలో సిద్ధమై సబ్జెక్ట్‌తోనే రావాలని స్పష్టం చేశారు.

20 నెలలుగా కూటమి నేతల మధ్య ఐక్యత కొనసాగుతోందని పేర్కొన్న సీఎం, ఇదే స్ఫూర్తి కింది స్థాయిలోనూ కనిపించాలని అన్నారు.

జిల్లా స్థాయిలో మూడు పార్టీల నాయకులు తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ఐక్యతను మరింత బలపర్చుకోవాలని సూచించారు.

అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని చంద్రబాబు తెలిపారు. అవసరమైతే 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతానన్నారు.

20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు.



జరిగిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సభకు పూర్తిస్థాయిలో సిద్ధమై సబ్జెక్ట్‌తోనే రావాలని స్పష్టం చేశారు. 20 నెలలుగా కూటమి నేతల మధ్య ఐక్యత కొనసాగుతోందని పేర్కొన్న సీఎం, ఇదే స్ఫూర్తి కింది స్థాయిలోనూ కనిపించాలని అన్నారు. జిల్లా స్థాయిలో మూడు పార్టీల నాయకులు తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ఐక్యతను మిగతా 2లో

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా విస్మరించింది

సభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే రాజీనామా చెయ్

రైతులకు టోకరా

జీవనాడిలో జీవం తీశారు

ఉద్ధరించామని చెప్పడం సిగ్గుచేటు

దమ్ము లేకపోతే రాజీనామా చెయ్ జగన్

పోలవరం ఎత్తు తగ్గించి, ఆరోగ్యశ్రీని చంపేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు

ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, దమ్ముంటే రాజీనామా చేయాలని డిమాండ్



రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ చేసిన ప్రసంగం పూర్తిగా డొల్లగా, అవాస్తవాలు, కల్పితాలతో నిండి ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టోకు కొన్ని మెరుగులు దిద్ది చదివినట్లుగా ఉందని, రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఎలాంటి దశ, దిశ లేదని ఆమె ఎద్దేవా చేశారు. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి మిగతా 2లో

## గడ్డాలు, మీసాలు మాకూ ఉన్నాయి



- గడ్డాలు, మీసాలు తమకూ ఉన్నాయని మాజీ మంత్రి అంబటి రాంబాబు కి టీడీపీ నేత బుద్దా వెంకన్నస్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
- లక్కీ డ్రా పేరుతో మోసం చేసిన కేసులో అంబటిని కోర్టుకు హాజరుపరుస్తున్న నేపథ్యంలో ఆయన 'పుష్ప' సినిమా హీరో స్టైల్లో తగ్గేలే అంటూ వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

## 'అసెంబ్లీలో మన గొంతు వినిపించకూడదని కుట్ర'

**మండలిలో బలం ఉంది కాబట్టి**

లడ్డూ వ్యవహారంపై ప్రశ్నించడాన్ని చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు

చేసిన తప్పులకు క్షమాపణ చెప్పాల్సింది చంద్రబాబే

టీటీడీలో నెయ్యి సప్లైపై ఒక పక్కా విధానం

2014--19 మధ్య కూడా అభియోగాలు ఎదుర్కొంటున్న కంపెనీలు నెయ్యి సరఫరా



శాసనసభ, మండలి బడ్జెట్ సమావేశాల సందర్భంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మాజీ ముఖ్యమంత్రి, మిగతా 2లో

## పాత గణాంకాలతో వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి

**వైసీపీది తప్పుడు ప్రచారం చేస్తోందంటూ అచ్చెన్నాయుడు ఫైర్**

జగన్ పాలనలో రైతు కుటుంబం సగటు అప్పు రూ. 2.45 లక్షలకు చేరిందని విమర్శ

రైతు ఆత్మహత్యల్లో గత పాలనలో ఏపీ టాప్-3లో ఉందని ఆరోపణ

మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం: మంత్రి అచ్చెన్నాయుడు



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు 2018-19 నాటి పాత గణాంకాలను చూపిస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం మిగతా 2లో

## వైట్‌హౌస్‌లో ట్రంప్-నెతన్యాహు కీలక భేటీ

కీలక వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్‌తో చర్చలు జరుగుతున్నాయని.. దౌత్యం అనిశ్చితంగానే ఉందని తెలిపారు. చర్చలు విఫలమైతే సమన్వయం కొనసాగుతుందని సంకేతాలు ఇచ్చారు. ఇరాన్‌తో నిరంతర చర్చలకు ఒత్తిడి తెచ్చానని.. ఇప్పటికీ చర్చలకు డోర్లు తెరిచే ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తానికి వార్నింగ్‌ల దగ్గర నుంచి చర్చలకు ట్రంప్ తెరలేపారు.డిసెంబర్ 28 నుంచి ఇరాన్‌లో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఖమేనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేశారు. పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ఇక భద్రతా దళాల కాల్పుల్లో 30 వేల మంది చనిపోయారు. దీంతో ట్రంప్ రంగంలోకి దిగి.. నిరసనకారులను చంపితే సైనిక చర్యకు దిగుతామని వార్నింగ్ ఇచ్చారు. అన్నట్టుగానే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ నౌక అరేబియా సముద్రానికి వచ్చి మోహరించింది. తక్షణమే అణు ఒప్పందం చేసుకోవాలని ఇరాన్‌పై ట్రంప్ తీవ్ర ఒత్తిడి చేశారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో ట్రంప్-నెతన్యాహు భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.ఇదిలా ఉంటే అమెరికా నేతృత్వంలో ఏర్పడిన బోర్డ్ ఆఫ్ పీస్‌లో ఇజ్రాయెల్ చేరింది. చాలా రోజుల తర్జన భర్జన తర్వాత నెతన్యాహు సంతకం చేశారు. ఈ ఫోరమ్‌లో పాశ్చాత్య భాగస్వాములతో పాటు టర్కీ, ఖతార్ కూడా ఉన్నాయి. గతంలో గాజాలో వారి పాత్రపై ఇజ్రాయెల్ విమర్శలు చేసింది. మొత్తానికి శాంతి మండలిలో ఇజ్రాయెల్ చేరింది.

## 260 కంపెనీలతో భారత్‌కు బ్రెజిల్ అధ్యక్షుడు

ఈ నెల 19 నుంచి 21 వరకు మూడ్రోజుల పర్యటనకు వస్తున్నట్లు ఆ దేశ విదేశాంగ శాఖ తెలిపిందిభారత్‌కు వస్తున్న ఈ బృందం.. బ్రెజిల్ చరిత్రలో విదేశీ పర్యటనకు వెళ్తున్న అతిపెద్ద బృందం కావడం గమనార్హం. అంతేకాదు బ్రెజిల్‌లో ఎన్నికలకు ముందు అధ్యక్షుడు లూలా చివరి విదేశీ పర్యటన కూడా ఇదే. గతేడాది జులైలో బ్రెజిల్ వెళ్లిన ప్రధాని మోడీ.. లూలాతో పలు కీలక అంశాలపై చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్‌లో లూలా పర్యటనకు బ్రెజిల్ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రెసిడెంట్ లూలా ప్రిన్సిపల్ ఫారెన్ పాలసీ సలహాదారు సెల్సో అమోరిమ్ తెలిపారు.వ్యూహాత్మక రంగాలు, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో సహకారానికి ఈ పర్యటనలో పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరిగే ఏఐ సమ్మిట్‌లో ప్రెసిడెంట్ లూలా పాల్గొంటారని, అదే సమయంలో విదేశాంగ శాఖ సహకారంతో భారీ బిజినెస్ సమావేశం ఏర్పాటు చేయనున్నామని బ్రెజిల్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ ఏజెన్సీ హెడ్ జార్జ్ వియానా తెలిపారు. భారత్‌కు తాము చేసే ఎగుమతులను ఇతర రంగాలకు కూడా వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. 260 బ్రెజిల్ కంపెనీల ప్రతినిధులు ఢిల్లీలో జరిగే బిజినెస్ మీటింగ్‌లో పాల్గొంటారని స్పష్టంచేశారు.

## బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!

విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదాలతో దద్దరిల్లాయి. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో సభా వాతావరణం వేడెక్కింది.గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20,000 ఇచ్చినట్లు చెప్పడం పూర్తిగా అవాస్తవమని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పింది నిజమని నిరూపిస్తే తాను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే క్రమంలో 'వసతి దీవెన' నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని, ప్రైవేటు ఆసుపత్రులు 'ఆరోగ్యశ్రీ'ని నిరాకరిస్తున్నాయని, 'తల్లికి వందనం' సక్రమంగా అందడం లేదని విమర్శించారు. "మేం సభను తప్పుదోవ పట్టించడం లేదు. అధికార పక్షం మా ఆరోపణలు తప్పని రుజువు చేస్తే, మా మాటలు వెనక్కి తీసుకుని సారీ చెబుతాం" అని బొత్స స్పష్టం చేశారు. అలాగే గత 19 నెలల్లో 60 ఏళ్లు నిండిన వారికి ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని, తాము పెట్టిన అర్హత నిబంధనలను ఏమైనా మార్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.బొత్స ఆరోపణలకు మంత్రి కొలుసు పార్థసారథి అంతే దీటుగా స్పందించారు. బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు నియోజకవర్గాలు, జిల్లాల వారీగా పంపిణీ చేసినట్లు పత్రాలతో సహా నిరూపిస్తామని, ఒకవేళ రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రతిసవాల్ విసిరారు. 'అన్నదాత సుఖీభవ' కింద 48 లక్షల మందికి లబ్ధి చేకూరితే, "ఒక్కరికీ పడలేదు" అనడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.

## గడ్డాలు, మీసాలు మాకూ ఉన్నాయి

గడ్డాలు, మీసాలు తమకూ ఉన్నాయని మాజీ మంత్రి అంబటి రాంబాబు కి టీడీపీ నేత బుద్దా వెంకన్నస్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.లక్కీ డ్రా పేరుతో మోసం చేసిన కేసులో అంబటిని కోర్టుకు హాజరుపరుస్తున్న నేపథ్యంలో ఆయన 'పుష్ప' సినిమా హీరో స్టైల్లో తగ్గేలే అంటూ వార్నింగ్ ఇచ్చారు. దీంతో అంబటి తీరుపై బుద్దా వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకూ గడ్డాలు, మీసాలున్నాయని, తాము కూడా తగ్గేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబుపై దూషణలు ఆపకపోతే ఊరుకోమన్నారు. అంబటిపై పలు అవినీతి కేసులున్నాయని, కోర్టుకు వెళ్తూ 'పుష్ప'లా స్టంట్ చేయడం దారుణమని బుద్దా వెంకన్న మండిపడ్డారు.కాగా వైసీపీ హయాంలో అప్పటి మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల పేరుతో సత్తెనపల్లి నియోజకవర్గంలో లక్కీ డ్రా నిర్వహించారు. అయితే ఇందులో అంబటి భారీగా అవినీతికి పాల్పడ్డారని జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో అంబటిపై కేసు నమోదు అయింది. ఇప్పటికే రెండు కేసులో ఆయన రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్నారు. ఈ రెండు కేసుల్లోనూ ఆయనకు బెయిల్ మంజూరు అయింది. అంతలోనే లక్కీ డ్రా పేరుతో మోసం చేసిన కేసులో ఆయన్ను కోర్టులో హాజరుపర్చేందుకు కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేశారు.

## ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర సన్నివేశం.. పవన్ ఛాంబర్లో బాలయ్య

సంఘటన కనిపించింది. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ..డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను ఆయన ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఆవరణలో ఎదురుపడితే మర్యాదపూర్వకంగా పలుకరించుకునే ఇద్దరు నేతలు.. ఛాంబర్లో సమావేశం కావడంతో..కీలక అంశాలపైనే చర్చించి ఉంటారని సమాచారం. ముఖ్యంగా హిందూపురం నియోజకవర్గానికి సంబంధించిన విషయాలు, ఇటీవల రాష్ట్ర రాజకీయాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. గతంలో బాలయ్య హోస్ట్ చేసిన అన్ స్టాపబుల్ షోలో ఇద్దరూ కలిసి ఒక వేదికపై కనిపించారు. మళ్లీ చాలాకాలం తర్వాత ఇద్దరూ ఇలా ఎదురెదురుగా కూర్చుని.. రాజకీయ పరమైన అంశాలపై చర్చించడం ఇరు పార్టీల శ్రేణుల్లో చర్చలకు దారితీసింది.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు వేర్వేరుగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి ఛాంబర్‌లో బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు.

## వైఫల్యాలపై నిలదీస్తాం.. అన్యాయాన్ని ప్రశ్నిస్తాం

ఇవ్వటానికి ప్రభుత్వం భయపడుతోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఆ పార్టీ శాసనసభా పక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల గొంతును వినిపిస్తే ప్రభుత్వం తట్టుకోలేకపోతోందన్నారు. రాష్ట్రంలో క్యాష్, లోకేష్, సూట్ కేసు అన్నట్టుగా వ్యవహారం నడుస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై మండలిలో గట్టిగా నిలదీస్తాం. అన్యాయపు పోకడలను గట్టిగా ప్రశ్నిస్తామని లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు."అంబటి రాంబాబును అన్యాయంగా అరెస్టు చేయటం నుండి మా నేతలపై అక్రమ కేసుల వరకు చర్చిస్తాం. తిరుమల లడ్డూ విషయంలో కూడా చంద్రబాబు హిందూ భక్తుల మనోభావాలను దెబ్బ తీశారు. మా హయాంలో నాణ్యత లేని నెయ్యి టాంకర్లను వెనక్కు పంపాం. అవన్నీ పక్కాగా రికార్డులు కూడా ఉన్నాయి.

## ఎవరైనా తప్పు చేసి ఉంటే సీబీఐ చూసుకుంటుంది

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి అంశం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఏపీలో ఈ అంశంపై అధికార పక్షం, వైసీపీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ అంశంపై తాజాగా జనసేన నేత, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంగా చెప్పారని బాలినేని అన్నారు. ఆ అంశంపై పదేపదే మాట్లాడటం వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని చెప్పారు. ఇంతటితో ఈ అంశాన్ని వదిలేయడం మంచిదని... ఎవరైనా తప్పు చేసి ఉంటే వారి సంగతి వేంకటేశ్వరస్వామి, సీబీఐ వాళ్లు చూసుకుంటారని అన్నారు. ప్రకాశం జిల్లాలో జనసేన పార్టీ బాధ్యతలను ఎవరికి అప్పగించాలనేది తమ అధినేత పవన్ కల్యాణ్ చూసుకుంటారని చెప్పారు.

## మహదేవప్ప ఆత్మహత్యలో చట్టం తన పని తాను చేసుకుపోతుంది

మక్తల్ మున్సిపాలిటీలో 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్యపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. మహదేవప్ప ఆత్మహత్యతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలు రుజువైతే తాను దేనికైనా సిద్ధమని అన్నారు.మహదేవప్పను బెదిరించినట్లుగా జరిగిన ప్రచారంపై మంత్రి స్పందించారు. బీజేపీ అభ్యర్థికి తాను ఎప్పుడూ ఫోన్ చేయలేదని స్పష్టం చేశారు. తన ఫోన్ కాల్ డేటాను పరిశీలించవచ్చని అన్నారు. పోస్టుమార్టం నివేదిక తర్వాత వాస్తవాలు వెలుగు చూస్తాయని అన్నారు. మహదేవప్ప ఆత్మహత్య కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. ఎన్నికల భయంతోనే మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారని వివరించారు.కాగా, మహదేవప్ప ఆత్మహత్యకు సంబంధించి ఆయన భార్య సత్యమ్మ పోలీసులకు ఇచ్చిన లేఖ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తనకు ఎవరూ ఓటు వేయరనే భయంతో తన భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె పోలీసులకు లేఖ ఇచ్చారు. ఓడిపోతాననే భయంతో క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు.

## వ్యక్తిగత కక్షలు వద్దు.. సబ్జెక్ట్‌తోనే సభకు రావాలి

మరింత బలపర్చుకోవాలని సూచించారు.అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని చంద్రబాబు తెలిపారు. అవసరమైతే 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతానన్నారు. సభలో ఆవు కథలు చెప్పడం మానేసి, సబ్జెక్ట్‌ను పూర్తిగా సిద్ధం చేసుకుని రావాలని ఆదేశించారు. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో తాను నోట్ చేసుకుంటానని చెప్పారు. అసెంబ్లీ జరుగుతున్న రోజుల్లో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సభ్యులంతా తప్పనిసరిగా సభలో ఉండాలని సూచించారు. తాను కూడా ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి సభ ముగిసే వరకు అసెంబ్లీలో ఉంటానని తెలిపారు.సభలో మాట్లాడేది 5 కోట్ల మంది ప్రజల తరఫుననేనని గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యేలకు హితవు పలికారు. అనుకున్న అంశాన్ని 3 నుంచి 7 నిమిషాల్లో స్పష్టంగా వివరించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. రూ.లక్ష కోట్లకు పైగా హైవే పనులు, రూ.90 వేల కోట్లకు పైగా రైల్వే పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని తెలిపారు. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.450 కోట్ల నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్, ప్రస్తుతం రూ.54 కోట్ల లాభాల్లోకి రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో రాష్ట్రానికి తీసుకురావాలని సూచించారు.అన్ని మతాలను గౌరవించాలని, భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో మతాల పట్ల గౌరవం లేకపోవడం వల్లే రామతీర్థం సహా అనేక ఆలయాలపై దాడులు జరిగాయని విమర్శించారు. తిరుమల శ్రీవారి లడ్డూ సహా అనేక చోట్ల కల్తీకి పాల్పడ్డారని ఆరోపించారు.ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల తొలిరోజున అసెంబ్లీ కమిటీ హాలులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన 60 ప్రధాన కార్యక్రమాలు, సాధించిన విజయాల జాబితాను సీఎం వివరించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:

1. తల్లికి వందనం: రూ.10,090 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ. 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం.
2. స్త్రీ శక్తి: 43.51 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.1,532 కోట్లు ఖర్చు.
3. దీపం 2 పథకం: 1.08 కోట్ల కుటుంబాలకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్ల పంపిణీ. ఇప్పటికి 3.64 కోట్ల సిలిండర్లు అందజేత, రూ.2,891 కోట్లు వ్యయం.
4. అన్నదాత సుఖీభవ: 46.86 లక్షల మంది రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున సాయం. రెండు విడతల్లో రూ.6,310 కోట్లు జమ.
5. ఎన్టీఆర్ భరోసా: నెలకు 63 లక్షల మందికి పింఛన్లు. ఇప్పటికి రూ.58,654 కోట్లు వ్యయం.
6. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం.
7. మత్స్యకార భరోసా: ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు.
8. నేతన్నలకు ఉచిత విద్యుత్: మరమగ్గాలకు 500, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్. లక్షకు పైగా కుటుంబాలకు లబ్ధి.
9. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000 సాయం. రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి.
10. అన్న క్యాంటీన్లు: 113 నియోజకవర్గాల్లో 205 క్యాంటిన్ల ద్వారా 7.50 కోట్ల భోజనాలు.
11. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు, స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్.
12. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ, అన్ని వర్గాలకు సమన్యాయం.
13. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 గౌరవ వేతనం.
14. ఇమామ్‌లకు నెలకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 గౌరవ వేతనం.
15. అర్చకులకు వేతనం రూ.15,000కు పెంపు. నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000, జూనియర్ లాయర్లకు రూ.10,000 గౌరవ వేతనం.
16. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీకి తొలి సంతకం.
17. 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకం పూర్తి. స్టైఫండ్ రూ.12,500కు పెంపు.
18. రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.
19. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు. బాలింతలకు ఎన్టీఆర్ బేబీ కిట్లు.
20. ప్రతీ నెలా 3వ శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'. చెత్తపన్ను రద్దు.
21. రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3,000 కోట్లతో నూతన రహదారులు.
22. కొత్తగా 25 పారిశ్రామిక పాలసీలు, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు.
23. విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు.

## ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం

ఒక్క విషయంలో చేయవచ్చు. టాటా సన్స్ ఛైర్మన్‌ను కలిసినప్పుడు ఆయన బాంబే హౌస్‌లో ఒక కప్పు టీ ఇచ్చారు. దావోస్‌లో నా పుట్టినరోజున కాగ్నిజెంట్ వారు ఒక కేక్ ఇచ్చారు. అంతకుమించి మేం లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక కప్పు టీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం" అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వైసీపీకి సవాల్ విసిరారు. పరిశ్రమలకు భూముల కేటాయింపుల్లో ఎలాంటి అవినీతికి తావులేదని, తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉద్యోగాలు కల్పించడమేనని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆరోపణలకు ఆయన ఈ విధంగా ధీటుగా బదులిచ్చారు.

మండలిలో భూ కేటాయింపులపై వాడీవేడి చర్చ

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలకు 99 పైసలకే భూముల కేటాయింపు అంశంపై వాడీవేడి చర్చ జరిగింది. గత 20 నెలల్లో ప్రభుత్వం కేటాయించిన భూములు, కుదుర్చుకున్న ఒప్పందాలు (ఎంవోయూలు), వాటి ధరల వివరాలపై వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు ప్రశ్నలు లేవనెత్తారు. విశాఖలో కోట్ల రూపాయల విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు 99 పైసలకే ఎలా ఇస్తారని వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై మంత్రి లోకేశ్ సమగ్రంగా సమాధానమిచ్చారు.

విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూమి

రాష్ట్రంలో కేవలం ఐదు విశ్వసనీయమైన (క్రెడిబులిటీ) కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఒజూ), కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు మాత్రమే ఈ ధరకు భూములు ఇచ్చామన్నారు. ఈ ఐదు కంపెనీల ద్వారా రాష్ట్రంలో సుమారు 65,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. ఉదాహరణకు, కాగ్నిజెంట్ మొదట 8,000 ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, భూమిపూజ సమయంలో ఆ సంఖ్యను 25,000కు పెంచిందని గుర్తుచేశారు.వైసీపీ తీరుపై మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీకి పరిశ్రమలు రాకూడదని, పెట్టుబడులను తరిమేయాలనే ఏకైక లక్ష్యంతో వైసీపీ పనిచేస్తోందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచిందని, అమర్ రాజా వంటి సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశారని విమర్శించారు. తాము 17 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థను రాష్ట్రానికి తీసుకొచ్చామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రలో రాబోతోందని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

హైదరాబాద్ మోడల్‌ను విశాఖలో పునరావృతం చేస్తాం

విశాఖలో బలమైన ఐటీ ఎకోసిస్టమ్ లేదని, దాన్ని నిర్మించడానికే ప్రభుత్వం తక్కువ ధరకు భూములు కేటాయిస్తోందని లోకేశ్ వివరించారు. 1994-2004 మధ్య చంద్రబాబు హైదరాబాద్‌లో ఐఎస్‌బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలకు తక్కువ ధరకే భూములు ఇవ్వడం వల్లే నేడు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందన్నారు. గుజరాత్‌లో టాటా నానో ఫ్యాక్టరీకి అప్పటి సీఎం నరేంద్ర మోదీ 99 పైసలకే భూమి ఇచ్చి మొత్తం ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో విశాఖను ఐటీ, జీసీసీ హబ్‌గా మార్చాలనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.చర్చ సందర్భంగా, అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి ప్రభుత్వం భూములు కట్టబెట్టాలని చూస్తోందని వైసీపీ సభ్యులు ఆరోపించారు. ఈ ఆరోపణను మంత్రి లోకేశ్ తీవ్రంగా ఖండించారు. తాము కేవలం ఐదు కంపెనీలకే 99 పైసలకు భూములు ఇచ్చామని, ఆరో కంపెనీ అయిన ఉర్సాకు భూములు కేటాయించినట్లు ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు.

## 'అసెంబ్లీలో మన గొంతు వినిపించకూడదని కుట్ర'

పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన మండలి సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే..:అందరూ యుద్ధంలో ఉన్నారు. నా కంటే మీకే ఇంకా బాగా తెలుసు. అందుకే మీరు కూడా బెటర్‌గా పోరాడతారు. మనకు అసెంబ్లీలో బలం తక్కువ. అక్కడ మన గొంతు వినపడకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది. సభలో ఉన్న ఏకైక ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. అయినా ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదు. ఎందుకంటే, మనకు ఆ గుర్తింపును ఇస్తే, విపక్షనేతకు కూడా సీఎంకు ఎంత సమయం ఇస్తారో దాదాపుగా సమయం మాట్లాడే అవకాశం ఇవ్వాల్సి వస్తుంది. అలా ఇవ్వడం ఇష్టం లేదు కాబట్టే, మన పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై గొంతెత్తలేం కాబట్టి, ఇక్కడ మీడియాతో మాట్లాడుతున్నాం. ఆధారాలతో సహా, అన్నీ వివరిస్తున్నాం.కౌన్సిల్‌లో మనకు బలం ఉంది. కాబట్టి మనకు మాట్లాడే అవకాశం వస్తుంది. మనకు మైక్ ఇస్తారు కాబట్టి, ప్రజల సమస్యలను గట్టిగా వినిపించే వీలుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ మీకు తెలుసు. సబ్జెక్టుల వారీగా పూర్తి అవగాహన పెంచుకొండి. అప్పుడే మనం గట్టిగా మాట్లాడగలం. దేనికైనా మంచి ప్రిపరేషన్ అవసరం. అవగాహన పెంచుకుంటే బాగా మాట్లాడగలుగుతాం. ఏ అంశంపై మాట్లాడినా తగిన ఆధారాలు, సాక్ష్యాలు చూపి మాట్లాడాలి. అప్పుడే మన గొంతు బలంగా పోతుంది.అంబటి రాంబాబు, జోగిరమేష్ ఇళ్లపై దాడులు, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడు, భూమన కరుణాకర్‌రెడ్డిపై దాడులు కానీ, కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు.. ఇవన్నీ కూడా లడ్డూ వ్యవహారంలో ప్రశ్నించడాన్ని తట్టుకోలేక చంద్రబాబు చేసినవే. చివరకు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మనం గుళ్లలో పూజలు చేసినా, చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. ఏకంగా భౌతిక దాడులు చేస్తున్నారు. ఒక అబద్ధం సష్టించి, దానికి రెక్కలు కట్టి ప్రచారం చేయడం తొలిసారి చూస్తున్నాం. అసలు కల్తీ నెయ్యి సరఫరాకు, వైయస్సార్‌సీపీకి ఏమాత్రం సంబంధం లేదు.లడ్డూ వ్యవహారానికి సంబంధించిన పరిణామాలను ఒకసారి చూస్తే.. ఈ వ్యవహారంలో ఆరోపణలకు సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే. లెంపలేసుకోవాల్సింది చంద్రబాబే. ఒకసారి జరిగిన తీరు చూస్తే, రాష్ట్రంలో మార్చి 16, 2024న ఎన్నికల కోడ్ వస్తే, మే 13న, పోలింగ్ జరిగింది. మే 15న టీటీడీలో నెయ్యి సరఫరాకు సంబంధించిన టెండర్లు ఓకే చేసి, ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇచ్చారు. జూన్ 4, ఎన్నికల ఫలితాలు వచ్చాయి, ప్రభుత్వం మారింది. చంద్రబాబు సీఎం అయిన తర్వాతనే నెయ్యి సరఫరా ప్రారంభమైంది. జూన్ 12, 20, 25 జూలై 4న మొత్తం నాలుగు ట్యాంకర్లను ఏఆర్ డెయిరీ సరఫరా చేసింది. అవన్నీ ల్యాబ్ పరీక్షల్లో పాస్ అయ్యాయి.ఆ తర్వాత జూలై 6, 12 తేదీల్లో వచ్చిన నాలుగు ట్యాంకర్లు నెయ్యి నాణ్యత పరీక్షల్లో ఫెయిల్ కావడంతో వెనక్కి పంపారు. జూలై 23న ల్యాబ్ రిపోర్టు రావడంతో, జూలై 25న నాలుగు ట్యాంకర్లను వెనక్కు పంపించారు. అయితే ఆ ట్యాంకర్లను జూలై 27న శ్రీకాళహస్తిలో వైష్ణవి డెయిరీకి సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత అవే ట్యాంకర్లు మరో డెయిరీ పేరుతో ఆగస్టు, సెప్టెంబరులో తిరిగి టీటీడీకి పంపారు. అలా వచ్చిన నెయ్యిని వాడారని, సీబీఐ ఛార్జిషీట్‌లో కూడా రాసింది.వెనక్కి పంపిన ట్యాంకర్లు తిరిగి టీటీడీలోకి వస్తే, జరిగిన పరిణామాలు, జరిగిన తేదీలు చూస్తే మొత్తం ఇవన్నీకూడా చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాతనే జరిగాయి. మరి సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే కదా? నిజానికి 2014--19 మధ్య ప్రీమియర్ డెయిరీ నెయ్యి సరఫరా చేసింది.

## పాత గణాంకాలతో వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి

చేస్తున్నాయని మండిపడ్డారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలోనే రాష్ట్ర రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని తెలిపారు.ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు స్పందిస్తూ, "2019-24 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో రైతు కుటుంబం సగటు అప్పు రూ. 2.45 లక్షలకు చేరింది. దీంతో దేశంలోనే అత్యధిక రైతు రుణాలున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. అంతేకాకుండా, ఎన్సీఆర్బీ లెక్కల ప్రకారం గత ఐదేళ్లలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం నిరంతరం టాప్-3లోనే ఉంది. ఈ వాస్తవాలను కప్పిపుచ్చి వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది" అని విమర్శించారు.కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో పీఎం-ప్రణామ్ పథకం కింద రూ. 216 కోట్లు, 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' కింద రూ. 695 కోట్లు సాధించారని తెలిపారు. కొబ్బరి రైతులను ఆదుకునేందుకు రూ. 200 కోట్లతో ప్రాసెసింగ్ పార్కులు, కర్ణాటక తరహాలో ఆధునిక మార్కెట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసి, పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను ధ్వంసం చేసిందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. చంద్రబాబు నాయకత్వంలో మళ్లీ వ్యవసాయాన్ని పండగలా మారుస్తామని, 'అన్నదాత సుఖీభవ' నినాదంతో ప్రతి రైతుకు భరోసా కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని వైసీపీకి హితవు పలికారు.వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ శాసనమండలిని శాసించాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం మండలిలో రాష్ట్ర అభివృద్ధిపై జరిగిన చర్చల్లో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై వైసీపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేకపోయిన వైసీపీ నేతలు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకొస్తుంటే బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.పరిశ్రమలకు భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ గణాంకాలతో సహా సమాధానం ఇస్తుంటే, వినే ఓపిక లేక వైసీపీ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.మన దేశానికి వస్తున్న ప్రతి వంద రూపాయల పెట్టుబడిలో 26 రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, ఇదే తమ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అచ్చెన్నాయుడు తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రావాలన్నా పరిశ్రమల స్థాపన అత్యవసరమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వైసీపీ నేతలను హెచ్చరించారు.. ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్‌లలో జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే సుమారు 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించబోతోందని ఆయన కీలక జోస్యం చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పట్టణ ఓటర్లు పట్టం కట్టారని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా విస్మరించింది

పాలనపై విజన్ గానీ, విజ్ఞత గానీ లేవని, సుపరిపాలన, సమతూకం మచ్చుకైనా కనిపించడం లేదని దుయ్యబట్టారు.సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని షర్మిల విమర్శించారు. రూ. 33 వేల కోట్లతో వాటిని అమలు చేస్తున్నామని చెప్పడం పూర్తిగా బూటకమని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ అడ్రస్ లేకుండా పోయిందని, తల్లికి వందనం కింద 20 లక్షల మంది విద్యార్థులను, అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులను మోసం చేశారని ఆరోపించారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీగా మార్చారని, గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రావడం లేదని విమర్శించారు. కోటి మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదని, కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు తగ్గించి దానిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో చంపేశారని, 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యాన్ని అందని ద్రాక్ష చేశారని మండిపడ్డారు. రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అనేవి అభూత కల్పనలని కొట్టిపారేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత అంటూ డ్రామాలు ఆడుతున్నారే తప్ప చేతల్లో అది కనిపించడం లేదని అన్నారు. కిలో రూపాయికి టమాటో, ఉల్లి అమ్ముకుంటున్న రైతులను పట్టించుకోకుండా, మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఆదుకున్నామని చెప్పడం దారుణమని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ వైఖరిపైనా షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది ఒక్కరోజు మురిపెం కోసం కాదని, మైకు ఇస్తేనే మాట్లాడతా అని మారం చేయడానికి అసెంబ్లీకి పంపలేదని అన్నారు. జగన్ తన సొంత అజెండాను పక్కనపెట్టి, ప్రజా అజెండాతో సభకు వెళ్లి అధికార పక్షాన్ని నిలదీయాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై, హామీలపై సభావేదికగా పోరాడాలని సూచించారు. శాసనసభకు వెళ్లే దమ్ము, ధైర్యం లేకుంటే జగన్ తన ఎమ్మెల్యేలతో సహా రాజీనామా చేయాలని షర్మిల సవాల్ విసిరారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైసీపీ ఎమ్మెల్యేలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల్(రా రాష్ట్రపతిఎఆశ్రీఖ) తీవ్ర విమర్శలు చేశారు.అసెంబ్లీ వేదికగా గవర్నర్ చేసిన ప్రసంగంపై ఆమె స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. "గవర్నర్ బడ్జెట్ ప్రసంగం అంతా డొల్ల. రాష్ట్ర అభివృద్ధిపై దశ - దిశ లేదు. అంతా అవాస్తవాలు.. కల్పితాలు. ఎన్నికల మేనిఫెస్టోకు మెరుగులద్ది చదివినట్లుంది. 19 నెలల పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం. పాలన తీరుపై గవర్నర్‌తో చెప్పించినవి పచ్చి అబద్ధాలు. పునర్:నిర్మాణం పేరుతో ఇంకా పబ్బం గడపడం తప్పా ప్రసంగంలో కొత్తదనం లేదు. కూటమి ప్రభుత్వానికి విజన్ లేదు.. విజ్ఞం లేదు. సుపరిపాలన లేదు.. సమతూకం అంతకన్నా లేదు.కూటమి సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్. 33 వేల కోట్లతో సూపర్ సిక్స్ అమలు చేస్తున్నామనేది బూటకం. నిరుద్యోగులకు నెలకు 3 వేలు ఇస్తామని చెప్పిన నిరుద్యోగ భృతి హామీ పత్తాకు లేదు. అన్నదాత సుఖీభవ కింద 40 లక్షల మంది రైతులకు టోకరా పెట్టారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు మోసం చేశారు. మెగా డీఎస్సీని దగా డీఎస్సీ చేశారు. గోడ క్యాలెండర్లు మారుతున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం రాదు. కోటి మంది మహిళలకు నెలకు 15 వందలు ఇచ్చే ఆడబిడ్డ పథకానికి దిక్కులేదు.. కానీ 5 లక్షల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలను చేస్తున్నామని చెప్పడం పూర్తిగా హాస్యాస్పదం.P4 తో పేదరికం అరికట్టడం అనేది పచ్చి మోసం. 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అంతా అభూత కల్పన. యూనివర్సల్ హెల్త్ పాలసీ పేరుతో సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని చంపారు. 1.43 కోట్ల కుటుంబాలకు వైద్యం అందని ద్రాక్ష చేశారు. పెండింగ్ ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వానికి సైతం పట్టింపు లేదు కానీ.. రాష్ట్రానికి గుదిబండలా మారే పోలవరం - నల్లమలసాగర్‌పై అమిత ప్రేమ చూపిస్తున్నారు.

## దద్దుగుల గ్రామంలో అగ్నిప్రమాదం పూరి ఇల్లు దగ్ధం

15 లక్షల ఆస్తి నష్టం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సరుగుడు పంచాయతీ శివారు దద్దుగుల గ్రామంలో అగ్ని ప్రమాదం వలన పూరి ఇల్లు దగ్నం గురువారం దద్దుకుల గ్రామంలో ఫంక్షన్ జరుగుతుండడంతో గ్రామస్తులు ఫంక్షన్లో ఉండటంవల్ల పక్క వీధిలో గ్యాస్ లీక్ అయ్యి ఏడు ఇల్లు దగ్నమయ్యాయి గొల్లపల్లి దేవుడు పలువురు ఇల్లు కాళీ బియ్యం ఇంటిలో సామాగ్రి బట్టలు విలువైన సర్టిఫికెట్లు తోపాటు నగదు దగనమయ్యాయి ప్రమాదాన్ని చూసిన గ్రామస్తులు అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు

## కోనేటి నాగేష్.అంకమ్మ. కుటుంబాలను పరామర్శించిన జిల్లా కలెక్టర్.వి వినోద్ కుమార్





**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్. రాంబాబు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని( గిరిజన)యానాదుల యూత్ ఫెడరేషన్ చొరవతో బాపట్ల జిల్లా,చెరుకుపల్లి మండలం,అరుంబాక పంచాయితీ,కామినేనివారిపాలెం కాలువ కట్టమీద ఉన్న యానాది కుటుంబాలను కలిసిన బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఈమధ్య రోడ్డు ప్రమాదంలో మరణించిన కోనేటి నాగేష్,అంకమ్మ కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి బాపట్ల గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్బులుగారు మరియు రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ఆ కాలువ కట్టమీద మీద ఉన్నటువంటి 10 యానాది కుటుంబాలకు నిత్యవసర సరుకులు,దుప్పట్లు,ఇంటి మీద కప్పుకునే పట్టాలు మరియు వంట సామాగ్రి వగైరా బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారి చేతులమీదుగా అందించడం జరిగినది అలాగే జిల్లాలోని అన్ని మండలాల వారిగా ఉన్నటువంటి యానాది కుటుంబాలు వారి యొక్క సమస్యలు ముఖ్యంగా ఆధార్ కార్డు లేని ప్రతి ఒక్కరు కూడా ఆధార్ కార్డు ఇప్పించే కార్యక్రమాన్ని చేయవలసినదిగా డిటిడబ్ల్యుఓ మరియు ఆర్డిఓ గార్లకు చెబుతూ యానాదుల యూత్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్ అయినటువంటి నన్ను కూడా ఈ కార్యక్రమంలోభాగస్వామ్యులు అవ్వాలని చెప్పగా నా బాధ్యతగా భావించి పనిచేస్తానని చెప్పడం జరిగినది అలాగే ఈ కార్యక్రమం జరగడానికి కారణమైన ముఖ్యులు బాపట్ల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్బులు గారికి,రెడ్ క్రాస్.సంస్థ వారికి,మమ్ములను గుర్తించి మా కోసం వచ్చి అండగా నిలబడిన బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కి మరియు జిల్లా మండల అధికారులకు ఆర్డీవో రామలక్ష్మి. తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, మరియు యానాదులు యూత్ ఫెడరేషన్ తరుపున ధన్యవాదాలు తెలిపినారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో కొత్తూరు సెంటర్ విద్యార్థుల ప్రతిభ.



**ఆలమూరు, ఫిబ్రవరి 12(అఖండ భూమి న్యూస్):** ఈనెల 8వ తేదీన తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం ఆర్.ఆర్.బిహెచ్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల విజేతల వివరాలు బ్లూ బెల్ట్ ఏ విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్, గోల్డ్ మెడల్ బ్లూ బెల్ట్ బి విభాగంలో గుత్తుల షణ్ముఖ, సిల్వర్ మెడల్, ఎల్లో బెల్ట్ బి విభాగంలో కోడూరి శ్రీ ఉదయ కృష్ణ దుర్గ సాకేత్ గోల్డ్ మెడల్ సాధించగా అదేవిధంగా ఇటీవల కాకినాడలో జరిగిన కరాటే టైక్వాండో బ్రౌన్ బెల్ట్ ఏ భాగంలో బుంగ అశ్విన్ గోల్డ్ మెడల్, సి విభాగంలో గెద్దాడ మనస్వి సిల్వర్ మెడల్ సాధించినట్లు కోచ్ మెరిపే సత్య కాంత్ తెలిపారు, విజయాలు సాధించిన విద్యార్థులను గురువారం నాడు స్థానిక కొత్తూరు సెంటర్ కరాటే అకాడమీలో టైక్వాండో విజేతలను మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ఆత్మ రక్షణకు కరాటే, కుంగ్ ఫూ, తైక్వాండో, బాక్సింగ్ వంటి మార్షల్ ఆర్ట్స్ కళలను నేర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సీనియర్ గ్రాండ్ మాస్టర్ తాతపూడి అబ్బులు, కోచ్ సత్యకాంత్, గెద్దాడ ప్రసాద్, పెయ్యల సత్యనారాయణ, పాల్గొన్నారు. విద్యార్థులను సీనియర్ కోచ్ లక్ష్మీ, సందీప్ కిరణ్, మాస్టర్ వెంకటలక్ష్మి తదితరులు అభినందించారు.

## నాతవరంలో జనసేన జనవాణి కార్యక్రమం

9. వినతులు స్వీకరణ



**ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనవాణి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర హాజరై వినతులు స్వీకరించారు మండలంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు మొత్తం 8. వినతులు అందినట్లు సూర్యచంద్ర తెలిపారు భూ వివాదాలు పింఛన్లు విద్యుత్ సరఫరా తదితర సంస్థలపై ఫిర్యాదు లు వచ్చినట్లు ఆయన తెలిపారు చెర్లపాలెం గ్రామానికి చెందిన రాజాన పోతురాజు తన కుటుంబానికి సంబంధించిన భూ వివాదంపై ఫిర్యాదు చేశారు తన తమ్ముడు కుమారుడు రాజాన నాగేశ్వరరావు లక్ష్మీపురం గ్రామంలో సర్వే నెంబరు 137. ఒకటి లో 46 సెంట్లు భూమిని తన నలుగురు అన్నదమ్ములకు తెలియకుండా రహస్యంగా రిజిస్ట్రేషన్ చేసుకుని తమను ఇళ్లలోకి వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు నాతవరం తాసిల్దార్ గారికి తెలియజేయడం జరిగిందని వాటిపై చర్యలు చేపడతామని తాసిల్దారు తెలిపారని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుమార్ మాకిరెడ్డి వెంకటరమణ అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్నా,-రామారావు



**పుల్లల చెరువు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పదో తరగతి విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ విజయవంతానికి పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,మేడికొండ రామారావు తనవంతు సహకారం అందిస్తున్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలకు అనుగుణంగా విద్యార్థులకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఆ సమయంలో విద్యార్థులు అలసటకు లోనుకాకుండా, చదువుపై పూర్తి ఏకాగ్రతతో ఉండాలంటే పౌష్టికాహారం అవసరమని తనవంతు సహకారం తో పిల్లలకు స్నాక్స్అందించారు. పది రోజుల పాటు అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తానని ఈసందర్భంగా మేడికొండ రామారావు తెలిజేశారు.

## వెలుగు పథకం ద్వారా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభించిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల ఎంబి పట్నం గ్రామపంచాయతీలో ఏ శరభవరం గ్రామంలో వెలుగు పథకం ద్వారా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ని గురువారం తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంక సత్తిబాబు గాలి శివకు ఒక్కొక్కరికి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహణకు 35 వేల రూపాయలు విలువగల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహించుకునే బండి మరియు 15 వేల రూపాయలు విలువ గల సామాన్లను అందజేయడం జరిగిందని వీటిని సద్వినియోగం చేసుకొని వ్యాపార అభివృద్ధికి వెలుగు పథకం తోడ్పాటు ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ సత్య శ్రీనివాస్ వెలుగు ఏపీఎం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వెలుగు జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు కోరుమిల్లి మణి డి. ఎర్రవరం సర్పంచ్ ఇనుపసప్పల సత్యవతి వర్రీ చరణ్ విష్ణుమూర్తి చింతలపూడి సాంబమూర్తి గాడి వీరన్న వై శ్రీను గ్రామ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమ్మె విజయవంతం



**జి మడుగుల. ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** లేబర్ కోడ్ రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూదేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో జి మాడుగుల మండల కేంద్రంలో రామాలయం వీధి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరాశన తెలియజేయడం జరిగింది. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు మత్స్యలింగం అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్నపడాల్ పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం29 కార్మిక చట్టాలు రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి ఉక్కుపాదంతో అణిచివేస్తున్నదని కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేయడానికి చట్టం అడ్డు తొలగించుకోవడానికి పథకం పేరుతో ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఉపాధి హామీకి ఇచ్చేవారని ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభుత్వం 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం విడుదల చేస్తుందని 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని తీసుకువచ్చిన నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కార్మికుల హక్కులు చట్టాలు రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో ఆదివాసీ 5 షెడ్యూల్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ చట్టం చేసి ఆదివాసి జాబ్ క్యాలండర్ ప్రకటించి ఆదివాసీ లకు ప్రత్యేక డిఎస్సి అమలు చేసి ఆదివాసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, స్కీమ్ వర్కర్లు అంగన్వాడీ, ఆశా, వీఓఏ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని 12 గంటలు పని దినం రద్దు చేయాలని 8 గంటల పని దినాలు కొనసాగించి నరేంద్ర మోడీ తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వివో ఏల సంఘం నాయకులు దేవి నాయుడు అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు మోదకొండమ్మ, వరలమ్మ, రాజేశ్వరి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఈశ్వరమ్మ,పూజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత భూముల సర్వే త్వరలోనే ప్రారంభం

తహసీల్దార్ మురళీబాబు వెల్లడి.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలో కొంతకాలంగా వెనుకబడి ఉన్న భూముల సర్వే నిర్వహణ ను త్వరలోనే ప్రారంభించుటకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు కొయ్యూరు తహసీల్దార్ మురళీ బాబు తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం కలిసిన విలేకర్లుతో ఆయన మాట్లాడారు. మండల పరిధిలో దాదాపు భూముల రీ సర్వే పూర్తి చేసినప్పటికీ రెండవ విడత చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం ఇప్పటికే పంచాయితీ ల వారీగా సమీక్ష చేసినట్టు ఆయన తెలిపారు. మండలంలో ఈ రీ సర్వే పుట్టకోట లో 19 మందికి మార్చిలో పట్టాలు ఇచ్చుటకు, పి. ఎల్. కొత్తూరు లో ఏప్రిల్ లో మరో 19 మందికి పట్టాలు ఇచ్చేందుకు నిర్ణయం చేసినట్టు తెలిపారు. కాట్రగడ్డ , కొండసంత, పుట్టకోట, రామన్నపాలెం, రామాపురం టెంకల పనుకు వంటి మరో 6 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అందించే ఐవి మర్ ఎఫ్ ప్రభుత్వ పథకాల పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. మండల తహసీల్దార్ కార్యాలయం లో ఇక నుంచి ప్రతి గురువారం భూములపై ఉన్న ల్యాండ్ డిస్ప్యూట్ (భూ వివాదాలు) కేసులు పై ఎంపీడీవో,తహసీల్దార్ మరియూ స్థానిక ఎస్ ఎస్ వంటి అధికార్ల తో కూడిన కమిటీ తో ప్రతి గురువారం నాడు తహసీల్దార్ కార్యాలయం లో వీటిపై సమీక్షించి పరిష్కార మార్గం ద్వారా సెటిల్ చేయుటకు నిర్ణయం చేసినట్టు తహసీల్దార్ మురళీ బాబు తెలిపారు.ఈ కమిటీ సమావేశంలో భూ వివాదా కేసులు త్వరితంగా సాలువు చేయుట వీలవుతుందని తెలిపారు. మండలంలో ఉన్న 33 పంచాయితీ ల్లో 146 గ్రామాల ప్రజలకు ప్రతి నెల అందించే నిత్యావసర సరుకులు పంపిణీ దిగువ నున్న కృష్ణాదేవిపేట ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి సరఫరా చేయటం ద్వారా చాలా గ్రామాల్లో ప్రజలకు సకాలంలో పూర్తి స్థాయిలో సరుకులు పంపిణీ చేయలేక పోతున్న పరిస్థితి ఉన్నట్టు తెలిపారు. దీని వల్ల సుదూర ప్రాంతాలైన యూ. చిడిపాలెం, మఠంభీమవరం, ఇంకా అనేక కొండపై నున్న మారుమూల గ్రామాల్లో గిరిజనులకు సరుకులు చేరటం ఆలస్యం అవుతుందనే మాట వస్తున్న నేపథ్యంలో ఈ సమస్య ను పరిష్కారం కోసం దగ్గరలో ఉన్న మండల కేంద్రము లో మరొక స్టాక్ పాయింట్ కల్పించే అంశాన్ని జిల్లా కలెక్టర్ మరియు సంబధిత ఉన్నతాధికార్లు దృష్టికి తెలియజేయనున్నట్టు తహసీల్దార్ మురళీబాబు తెలియజేసారు.

# కార్మికుల ద్రోహి నరేంద్ర మోడీ..!!

4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యేంతవరకు పోరాడుతాం..!! సి.ఐ.టి.యు, నందికొట్కూరు..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం వచ్చినప్పటి నుండి కార్మికులపై కక్ష సాధింపు చేస్తూ కార్పొరేట్లకు ఊడియం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్ర మోడీ కార్మికుల ద్రోహి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు అన్నారు.గురువారం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటు పరం ఉపసంహరించుకోవాలని,ఉపాధి హామీ చట్టాన్ని యధా విధంగా కొనసాగించాలని,ఉద్యోగ కార్మికులకు భద్రత కల్పించాలని, నరేంద్ర మోడీ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్థానిక కొత్త బస్టాండ్ నుండి ర్యాలీగా కార్మికులు కదం తొక్కుతూ 4 లేబర్ కోడులు రద్దు చేసే వరకు పోరాడుతామని కార్మికులు కన్నీర చేసి పటేల్ సెంటర్ చేరుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సి.ఐ.టి.యు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.పకిరిసాహెబ్,బెస్తరాజు,ఎం.కర్ణ,మాట్లాడుతూ,దశాబ్ద కాలంనాటి నుండి కార్మికులు పోరాడి ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న 29 చట్టాలను నరేంద్ర మోడీ 4 లేబర్ కోడులుగా విభజించి యజమానులకు అనుకూలం చేసి కార్మికులను బానిసలుగా చేయడానికి నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారు.4 లేబర్ కోడ్ లు అయితే పని గంటలు పెరుగుతాయని,పని భారం పెరుగుతుందని,కనీస వేతనాలు అమలు కావని,కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని, మహిళలకు రక్షణ లేకుండా పోతున్నారు.ఈ 4 లేబర్ కోడులు రద్దు అయ్యేంతవరకు పోరాడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం ప్రజాసంఘాల నాయకులు,వెంకటేశ్వర్లు,సి.నాగన్న,తారేష్ రెడ్డి,లక్ష్మన్న,శేఖర్,ఎస్.ఉస్మాను,అంగన్వాడి వర్కర్ సీనియర్ నాయకులు డి.మదర్బి,కృషిద్బి,సాజిదా,లక్ష్మీ ప్రసన్న,పద్మావతి,ఆశ వర్కర్స్ నాయకులు,నజీర్నిశ,సావిత్రి,మున్సిపల్ వర్కర్స్ నాయకుల ఎస్.బషీద్,నాగన్న,ప్రతాప్,వి.వో.ఏ సంఘం నాయకులు పుల్లంరాజు,ఈశ్వరమ్మ,గంధం,హుస్సేన్,అమ్మ,మద్దమ్మా,బిరమ్మ,శ్రీని వాసులు,రామ్ రెడ్డి,మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు చెర్ల.గాబ్రియల్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి

కొయ్యూరులో దేశవ్యాప్త సమ్మె విజయవంతం

సిఐటియు నాయకులు ఎస్ సూరిబాబు





**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే లేబర్ కోడులను రద్దు చేయాలని సిఐటియు నాయకులు ఎస్ సూరిబాబు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కొయ్యూరులో సమ్మె నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ సూరిబాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికే లేబర్ పోడ్లను అమలు చేయడం వల్ల కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నాయని కార్మికులు కు ధర్నాలు సమ్మెలు చేసి మాట్లాడే హక్కు కోల్పోయారని లేబర్ పోడు అమలు చేయడం వలన కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి అవకాశం ఉందన్నారు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ సిహెచ్డబ్ల్యు మిడ్ డే మీల్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చే వ్యక్తి చాకిరి చేయించి తక్కువ వేతనాలు ఇస్తున్నారు అన్నారు వారందరికీ కనీస వేతనాలు అమలు చేయడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వలేదని సుప్రీంకోర్టు ఇంటర్నేషనల్ లేబర్ కోర్టు ఆర్థిక కమిటీ ఆదేశాలు ఉన్నప్పటికీ కనీస వేతనాలు అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని విమర్శించారు స్కీం వర్కర్లు అందరికీ కనీస వేతనాలు 26000 చెల్లించాలని జీవితంలో సగం రిటైర్మెంట్ కి పెన్షన్ ఇవ్వాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని స్కీం వర్కర్లకి అమలు చేయాలన్నారు సిహెచ్డబ్ల్యులు ను ఆశ వర్కర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కారణంగా రూపొందిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు విబిజి రాంజీ పథకం గా పేరు మార్చడం అవసరం ఏముందని అన్నారు. జాతిపిత స్వతంత్రం తెచ్చిన గాంధీ పేరు మీద ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మార్చవలసిన అవసరం ఏముందని ఉపాధి హామీ పథకాన్ని నిర్వేదం చేయాలని కొత్త పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని విమర్శించారు కొత్త చట్టాన్ని రద్దు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు కొత్త చట్టాన్ని రద్దుచేసి పాత చట్టమే ఉంచాలని అలా కాకుంటే ప్రజలు పని హక్కు కోల్పోతారని తెలిపారు కార్మికులు కర్షకులు అందరూ ఐక్యమత్యమై పోరాటం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని కార్మికులందరూ గమనించాలని పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో వీటన్నిటిపై పోరాటాలు ఉధృతం చేస్తామని కార్మికులందరూ ఐకమత్యంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తులబడ ప్రసాదు బొంజన్న అంగన్వాడి నాయకులు అచ్చి అమ్మ ముత్యాలమ్మ అన్నపూర్ణ మినీ ఆశా కార్యకర్త అచ్చియమ్మ తదితరులు పాల్గొన్నారు

## బ్రాందీ షాపుల కొరకు దరఖాస్తులు..!!

జఫ్రుల్లా..ప్రొహిబి షన్ అండ్ ఎక్సైజ్, సబ్ ఇన్స్పెక్టర్, నందికొట్కూరు..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు గీత కులాలా బ్రాందీ షాప్ కు గజెట్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా నందికొట్కూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జఫ్రుల్లా మాట్లాడుతూ నందికొట్కూరు స్టేషన్ పరిధి లోని పగిడ్యాల మండలం లో గీత కులాల బ్రాంది షాప్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి అన్నారు.ఇది గౌడ కులస్థులకు రీజర్వు చేసి ఉన్నారు.కావున గౌడ కులస్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొ వలెను అన్నారు.చివరి తేది 21.02.226 సాయంత్రం 5.00 గంటల లోపల నందికొట్కూరు స్టేషన్ లో లేదా నంద్యాల జిల్లా పరిధి లోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో ఎక్కడైనా దరఖాస్తూ చేయవచ్చు అన్నారు.నంద్యాల జిల్లా కలెక్టర్ వారి సమక్షం లో 23.02.2026 ఉదయం 8.00 వి.సి.హాల్ కలెక్టర్ ఆఫీస్ నంద్యాలలో లాటరీ తీయ బడును అన్నారు.ఆసక్తి గలవారు అందరూ తప్పకుండా దరఖాస్తూ చేసో వలసింది తెలియజేయడం జరిగింది.

## ఈనెల 21న మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో జెడివి ప్రసాద్




**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 21న మండల సర్వసభ్య సమావేశం మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి జెడివి ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎంపీడీవో జెడివి ప్రసాద్ మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షుడు బడుగు రమేష్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి మండలంలో ఉన్న 33 పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు అలాగే మండలంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు వారి యొక్క నివేదికలతో హాజరుకావాలని ఎవరైనా హాజరు కాకపోయినట్లయితే వారి సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఎంపీడీవో జెడివి ప్రసాద్ తెలిపారు

## నెక్కంటి కుటుంబ సభ్యులను పరామర్శించిన బండారు శ్రీనివాస్



**ఆలమూరు, ఫిబ్రవరి 12(అఖండ భూమి న్యూస్):** ఉభయగోదావరి జిల్లాల గోదావరి డైరీ మాజీ డైరెక్టర్ నెక్కంటి ఆదినారాయణ మృతి పట్ల కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఆలమూరులోని నెక్కంటి స్వగృహానికి విచ్చేసి ఆదినారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన కుమారులు శ్రీనివాస్, ఆనంద్ లను పరామర్శించి ఓదార్చారు. బండారు శ్రీనివాస్ వెంట ఆలమూరు, పిఏసిఎస్ అధ్యక్షులు వంటిపల్లి సతీష్ కుమార్, నల్లా వెంకన్న,మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, జనసేన పార్టీ నాయకులు సిరిగినేడి పట్టాభి, చల్లా వెంకటేశ్వరరావు, డిపి రావు, ఎలుగుబంటి కనకయ్య, రాజాని సుబ్రహ్మణ్యం, సామంతుల నాని, పారాబత్తుల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ కోర్సులు..!! ప్రిన్సిపాల్ కే.రంగముని..



**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్)** నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ప్రధాన మంత్రీ కౌశల్ వికాస్ యోజన (పీ.ఎం.కే.వీ.వై) సంయుక్త ఆధ్వర్యంలో సెక్యూరిటీ ఎనాలిస్ట్ కోర్సుకు ఉచిత శిక్షణ ఇస్తామని కళాశాల ప్రిన్సిపల్ కె.రంగముని గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.సెక్యూరిటీ ఎనాలిస్ట్ కోర్సుకు డిగ్రీ,బీటెక్ లేదా డిప్లొమా లో కంప్యూటరు కోర్సు కలిగిన విద్యార్థులకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు.కోర్సు పూర్తి చేసిన వారికి కేంద్ర ప్రభుత్వంతో గుర్తింపుతో కూడిన సర్టిఫికెట్ ఇస్తామని,శిక్షణ అనంతరము ఉత్తీర్ణత సాధించిన వారికి ఆయా కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు.యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఫిబ్రవరి 20 వ తేదీ లోపు అర్హత కలిగిన యువతీ యువకులు కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్ ను సంప్రదించాలి అన్నారు.ఇతర వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సి.వెంకటరమణ సెల్..9154830286 ను సంప్రదించాలి.

అఖండ భూమి

శుక్రవారం 13-02-2026

# ఏ.ఐ.టీ.యూ.సి ఆధ్వర్యంలో వినూత్నంగా కార్మికులు ఉరి తాళ్ళతో నిరసన..!!

దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నిరసన..!!

4లేబర్ కోడ్ ల రద్దు కోరుతూ సమ్మె..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని కోరుతూ చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం నందికొట్కూరు పట్టణంలోని పటేల్ కూడలిలో సి.పి.ఐ అనుబంధ,ఏ.ఐ.టి.యూ.సి ఆధ్వర్యంలో కార్మికులు వినూత్నంగా ఉరి తాళ్ళతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ.ఐ.టి.యూ.సి నంద్యాల జిల్లా అధ్యక్షుడు వి.రఘురాం మూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం కార్మికుల సంక్షేమం కోసం 29 కార్మిక చట్టాలను ప్రవేశపెట్టడం జరిగిందని,కాగా ప్రస్తుతము అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి,కార్మిక హక్కులను కాలరాసేందుకు కుట్రలు పన్నుతుందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఆయా ప్రభుత్వ రంగ సంస్థల్లో 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని,అదేవిధంగా కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు సమాన పనికి సమాన వేతనాన్ని అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి కూలీలకు రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలని,అదేవిధంగా ఉపాధి వేతనాన్ని రోజుకు రూ 600 చెల్లించాలన్నారు.స్కీమ్ వర్కర్స్ కి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నెలకు రూ 26వేల వేతనం మంజూరు చేయాలని,ఈ.ఎస్.ఐ,పి.ఎఫ్, గ్రాట్యూటి,రిటైర్మెంట్ బెనిఫిట్ అందజేయాలని డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు కార్మికుల సంక్షేమ బోర్డును పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు.కార్మిక,కర్షక వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వము నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఏ.ఐ.టీ.యూ.సి నాయకులు హంద్రీ నీవా,శ్రీనివాసులు,రాముడు,మాభాష,రామకృష్ణ,నాగేంద్ర,రవి,ప్రతాప్ ,ఏపి రైతు సంఘం మండల నాయకులు దేవనూరు రమణ,మౌలాలి,నాగేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరులో హోరెత్తిన ప్రజా గళం..!!స్తంభించిన ట్రాఫిక్..!!

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై చలో పటేల్ సెంటర్..!!

4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి..!!

ఐ.ఎఫ్టీ.యూ రైతుకూలీ సంఘాల ధ్వజం..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానాలను నిరసిస్తూ,కిసాన్ మోర్చా పిలుపుమేరకు నందికొట్కూరు పట్టణంలో కార్మిక,రైతు లోకం సమరశంఖం పూరించింది.గురువారం ఉదయం పాత బస్టాండ్ నుండి పటేల్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించిన నిరసనకారులు,అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు.దాదాపు గంటపాటు రహదారిని దిగ్బంధించడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది.ఐ.ఎఫ్టీ.యూ జిల్లా అధ్యక్షుడు మజీద్ మీయా అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.నరసింహులు,అఖిల భారత కిసాన్ మహాసభ నాయకులు పిక్కిలి.వెంకటేశ్వర్లు, ఐ.ఎఫ్టీ.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్ ప్రసంగించారు.నాయకులు మాట్లాడుతూ,చారిత్రక పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కాలరాస్తూ,కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మికులను బానిసలుగా మార్చాలని చూస్తోంది అని మండిపడ్డారు.రాష్ట్రంలోని తెలుగుదేశం-జనసేన కూటమి ప్రభుత్వం కూడా దీనికి వత్తాసు పలుకుతూ10 గంటల పని దినాన్ని అమలు చేయాలని చూడటం అత్యంత దుర్మార్గమని విమర్శించారు.ప్రధాన డిమాండ్లు..!!1)వేతన సవరణ:స్కీమ్ వర్కర్లైన అంగన్‌వాడీ,ఆశా,మధ్యాహ్న భోజన కార్మికులను పర్మినెంట్ చేయాలి.2) కనీస వేతనం రూ.30,000/- అమలు చేయాలి.3)ఉపాధి హామీ పథకం విబి రాంజీ పథకాన్ని రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలి.4)ఏటా 200 రోజుల పని,రోజుకు రూ.700/-వేతనం కల్పించాలి 5)సంక్షేమ బోర్డులు..భవన నిర్మాణ మరియు ఆటో కార్మికుల కోసం తక్షణమే సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి. 6)రుణమాఫీ..రైతుల రుణాలు తక్షణమే మాఫీ చేయాలి,పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. 7)అవుట్‌సోర్సింగ్ రద్దు,కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి ఎన్నికల హామీలను నెరవేర్చాలి. అని హెచ్చరిక చేశారు.దేశవ్యాప్తంగా దాదాపు 50 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో భాగస్వాములవుతున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వాలు తమ మొండి వైఖరిని వీడకపోతే వామపక్ష,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మరో విప్లవాత్మక ఉద్యమాన్ని నిర్మిస్తామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా నాయకులు రమణయ్యశెట్టి,ఎల్లానాయుడు,పుల్లన్న,శివ,ఐ.ఎఫ్టీ.యూ నాయకులు తిక్కయ్య,మున్సిపల్ వర్కర్స్ నాయకులు గోవిందు,శేఖర్,అశోకు,బాలాజీ.పీ.ఓ.డబ్ల్యూ నాయకురాలు చురిబీ,రమణమ్మ,ఎస్.బీబీ,ఏ.ఐ.సీ.సీ.టీ.యూ నాయకులు లింగాల. శ్రీనివాసులు,సామన్న,షేక్షావలి,ఏ.ఐ.కే.ఎం నాయకులు ఏసన్న,సుధాకర్,యేసురత్నం తదితరులతో పాటు వందలాది మంది హమాలీ,ఆటో,భవన నిర్మాణ కార్మికులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయడం జరిగింది.

# మహాశివరాత్రికి సిద్ధమవుతున్న మానం వెంకటేశ్వర్లు వ్యవసాయ క్షేత్రం

ప్రభల నిర్వహకులకు భక్తులకు అధికార యంత్రాంగానికి

అన్నదాన ఏర్పాట్లు..

త్రికోటేశ్వరుని ఆశీస్సులతో

3 దశాబ్దాలుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం..



**చిలకలూరిపేట ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మహా శివరాత్రి నీ పురస్కరించుకొని దక్షిణ కైలాసంగా పేరొందిన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఉత్సవాల నిర్వహణలో చిలకలూరిపేట కు ప్రత్యేక చరిత్ర ఉందని ఉమ్మడి గుంటూరు జిల్లా జిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు మానం వెంకటేశ్వర్లు అన్నారు.మహా శివరాత్రిని పురస్కరించుకొని కొట్టప్పకొండ వద్దనున్న వారి వ్యవసాయ క్షేత్రంలో ఏట 10, నుంచి 15 వేల మందికి నిర్వహించుకునే అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లను ఆయన దగ్గర వుండి పర్యవేక్షిస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన మహిమాన్విత క్షేత్రం.భక్తులకు ప్రీతి పాత్రుడైన శివుడు కోటప్పకొండలో కొలువై భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్నాడనీ.ప్రతి ఏటా మహాశివరాత్రి రోజునఎంతో వైభోవపేతంగా జరిగే కోటప్పకొండ తిరణాళ్లకు శివయ్య ఆశీస్సుల పొందేందుకు,మొక్కులు చెల్లించుకునేందుకు, రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు,ఆ త్రికోటేశ్వరుని ఆశీస్సులతో గడిచిన మూడు దశాబ్దాలుగా ప్రతి ఏటా 10 నుంచి 15 వేల మందికి మా వ్యవసాయ క్షేత్రంలో నిర్విఘ్నంగా రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం తో పాటుగా ప్రభల నిర్వహకులకు కావలసిన నీటి వసతులు,సేద తీరేందుకు వసతులను ఎప్పుడూ ఏర్పాటు చేసుకునే విధంగానే ఈ ఏడాది కూడా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు, మహాశివరాత్రి పర్వదినాన కోటప్పకొండ త్రికోటేశ్వరుని దర్శనానికి విచ్చేసే, ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రంగానికి, భక్తులకు , ఉత్సవాలను తిలకించేందుకు విచ్చేసే పరిసరప్రాంత ప్రజలకు త్రికోటేశ్వర ని ఆశీస్సులు పొంది మా ఆతిథ్యం స్వీకరించవలసినదిగా కోరారు,

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల కమిటీ క్రియాశీల పాత్ర అవసరం



**రంపచోడవరం, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతీ పరిధిలోని కన్నారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న విద్యా బోధనతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం సక్రమంగా అందుతున్నదీ లేదీ తల్లిదండ్రుల కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కమిటీలో సభ్యులుగా ఉన్నాం అంటే కేవలం నామమాత్రంగా కాకుండా, పాఠశాల అభివృద్ధిలో చురుకుగా పాల్గొనాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. తల్లిదండ్రుల కమిటీ ప్రతి నెల కనీసం ఒక సమావేశం నిర్వహించి, పిల్లల విద్యాభ్యాసం, హాజరు, భోజన నాణ్యత, మౌలిక సదుపాయాలపై చర్చించాలన్నారు. విద్యాభివృద్ధితో పాటు పాఠశాల భౌతిక అభివృద్ధి కూడా ఎంతో అవసరమని, అందులో భాగంగా తాము చేయగల సహకారం అందించాలని కోరారు. పాఠశాల భవన నిర్మాణానికి ఇప్పటికే మంజూరు లభించిందని, గత మండల సర్వసభ్య సమావేశంలో ఈ విషయాన్ని ప్రశ్నించగా, మార్చి నెల నుంచి పనులు ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు వంశి కుంజం తెలిపారు. పిల్లల విద్యాభ్యాసంలో గానీ, భోజన వ్యవస్థలో గానీ ఏవైనా లోపాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ వైస్ చైర్మన్ పద్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, వికా వెంకన్న, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు పెనుయేలు మినిస్ట్రీస్ మెరుగైన వైద్య సేవలు అందించటం హర్షనీయం




**పిట్టలవాని పాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడం ద్వారా వారు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అల్లూరు గ్రామ సర్పంచ్ చెంచు లక్ష్మి స్పష్టం చేశారు. గురువారం పిట్టల వాని పాలెం మండలం లోని అల్లూరు లక్ష్మీపురం కాలనీలో పెనుయేలు మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఆశ్రమం హ్యాండ్ ఆఫ్ హోప్ వారి ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ రవివర్మరాజు మాట్లాడుతూ అల్లూరు గ్రామ ప్రజలకు అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్య శిబిరం ఏర్పాటు చేయటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ వైద్య శిబిరం ఏర్పాటుకు ముందుకు వచ్చిన పెనుయేలు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు కాగిత డేవిడ్ ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆశ్రమం హ్యాండ్ ఆఫ్ హోప్ నిర్వాహకులు జయ రాజుకు రవివర్మరాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ శిబిరంలో జనరల్ వైద్య సేవలతో పాటు కళ్ళు దంతాలు ఎక్స్రేరే ఈసీజీ రక్త పరీక్షలు వంటి సేవలను గ్రామస్థాయిలోనే నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 350 మందికి ఉచితంగా వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ తీతు వైద్యులు డాక్టర్ భరత్ డాక్టర్ ప్రదీప్ డాక్టర్ దుర్గాశ్రీ, డాక్టర్ గౌరీ లిఖిత డాక్టర్ సంపత్ మాజీ సర్పంచ్ బడుగు ప్రకాష్మాజీ సర్పంచ్ ధర్మారావు మండే విజయ్ కుమార్ పాస్టర్ లాబాను రాజు యు. వెంకటేశ్వర రావు వాలి శివారెడ్డితదితరులు పాల్గొన్నారు.

# రామరాజుపేట లో జిల్లా పరిషత్ హై స్కూల్ లో డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమం..

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన పెంచుకోవాలి.






**గోకవరం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** యువత డ్రగ్స్ మత్తు పానీయాలు వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కామరాజుపేట పి యమ్ శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు విద్యార్థుల తండ్రి తండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి గ్రామపరవీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈసందర్భంగా తూర్పుగోదావరి జిల్లా నార్త్ జోన్ ఈగల్ టీం పోలీసు సిబ్బంది తో కలిసి డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలు గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి కొత్తపల్లి గ్రామం లో ర్యాలీ నిర్వహించి , గంజాయి మహమ్మారిని తరిమి కొట్టాలని కర పత్రాలు పంచిపెట్టడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు యం. నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# పశు సంపదతో గిరిజనులు ఆర్థిక అభివృద్ధి

డిఈఈ రఘు వెల్లడి



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** పసు సంపదతో గిరిజనులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యమని డి ఈఈ రఘు తెలిపారు. మండలంలో వెలగల పాలెం సికాయ పాలెం రావి మాను పాలెం గ్రామాల్లో నిర్మించిన గోశాలలను డిఇ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిజి మాట్లాడుతూ మండలంలో 33 పంచాయితీల్లో 15 గోశాలలో మంజూరు అయ్యాయని వాటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గోశాలలో నిర్మించడం జరుగుతుందన్నారు. స్థానిక పశు వైద్యాధికారి వెలుగు సిబ్బందికి అనుసంధానం చేసి 300 మంది కుటుంబాలకు ఉపాధి కల్పించడం గేయంగా గేదెలు ఆవులు ను 8 శాతం రాయితీతో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రుణాల మంజూరు చేయించిన వెటర్నరీ డాక్టర్ రాజేష్కు పిఓ మేడంకు వెలుగు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇరువాడ రత్నకుమారి, టిడిపి నాయకుడు ఇరవాడ సత్యనారాయణ లబ్ధిదారు గ్రామస్తులు పాల్గొన్నారు

# నామాల యేసు రాజు ని పరామర్శించిన జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్.



**ఆలమూరు, ఫిబ్రవరి 12(అఖండ భూమి న్యూస్):** కొత్తపేట నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ మండలంలోని సంధిపూడిలో గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా కాలికి తగిలిన గాయానికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న నామాల యేసు రాజు (సాక్షి విలేకరి) ను పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన కోలుకుని దైనందిన జీవితంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.జనసేన పార్టీ మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, చింతలూరు సొసైటీ చైర్మన్ నల్లా వెంకన్న, గ్రామ సర్పంచ్ తోట భవానీ వెంకటేశ్వర్లు, మోటుపల్లి రాంబాబు పాల్గొన్నారు.

# మల్యాల పంప్ హౌస్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జి వెంకట రామిరెడ్డి..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణానికి మాల్యాల పంపు హౌస్ నుండి వచ్చు పైపు లైన్ లికేజీలను రిపేరీలు చేస్తుండగా పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ జి.వెంకట రామిరెడ్డి అనంతరం పట్టణం లో నీటి సమస్యలు తలెత్తకుండా నీటిని సరఫరా చేయాలని సంబంధిత డి.ఈ ని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ దినేష్ కుమార్,మనోజ్,కుమార్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు కాట్రేనికోన మండల బడ్జెట్ సమావేశం




**కాట్రేనికోన ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10:00 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో రాజేశ్వరరావు తెలిపారు. బడ్జెట్ ఢ సర్వసభ్య సమావేశం కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ కార్యాలయలో నిర్వహిస్తున్నందున అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుందన్నారు.

# నేడే శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం



**శంఖవరం, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన శంకవరం గ్రామంలో గల అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం దత్తత దేవాలయం అయిన శ్రీ పార్వతి మల్లేశ్వర స్వామి దివ్య కళ్యాణం ఈరోజు శుక్రవారం రాత్రి 9 గంటలకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అర్చకులు రాంపల్లి బ్రహ్మానంద శర్మ, కుమార్ శర్మ తెలిపారు. బుధవారం అర్చకులు మాట్లాడుతూ 13వ తేదీ శుక్రవారం నుండి 18వ తేదీ వరకు స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవములు జరుగుతాయన్నారు. 13వ తేదీ శుక్రవారం ఉదయం సుప్రభాత సేవతో గణపతి పూజ, పుణ్య హావచనం నిర్వహించి సాయంత్రం స్వామి, అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. రాత్రి 9 గంటలకు స్వామి, అమ్మవార్ల దివ్య కళ్యాణం జరుగుతుందని తెలిపారు. 14వ తేదీ స్థిర వారం స్వామివారికి అభిషేకములు, సర్వదర్శనములు జరుగుతాయన్నారు. 15వ తేదీ ఆదివారం స్వామి వారి సుప్రభాత సేవ, అభిషేకముల అనంతరం సదస్యం, పండితా సత్కారములు ఘనంగా నిర్వహిస్తామన్నారు. 16వ తేదీ సోమవారం సర్వదర్శనములు, త్రిశూల స్నానము జరుగుతుందని, 18వ తేదీ బుధవారం రాత్రి 9 గంటలకు స్వామివారికి శ్రీ పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిపిస్తామని తెలిపారు. కావున స్వామి, అమ్మవారి దివ్య కళ్యాణం ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ హాజరై, స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని బ్రహ్మానంద శర్మ,కుమార్ కోరారు.

# మత్తు మందు ఇచ్చి బంగారం దొంగతనం చేసిన మహిళకు జైలు శిక్ష

ప్రభుత్వం తరపున చాకచక్యంగా వాదనలు వినిపించిన జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కప్పల సునీల్ కుమార్.

**ఆలమూరు, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మత్తు మందు ఇచ్చి బంగారం దొంగతనం చేసిన వేర్వేరు కేసులలో మహిళకు మూడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ 2000 జరిమానా విధిస్తూ రామచంద్రపురం 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి ఆనంది గురువారం తీర్పు వెలువరించారు. అనపర్తి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం.187/2024, అలాగే బిక్కవోలు పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెం.109/2023 కేసులలో ముద్దాయి అయిన నడిపల్లి సూర్య చంద్ర చక్ర జగదాంబ అలియాస్ బుజ్జమ్మ పై సమగ్ర విచారణ అనంతరం ఆమెకు ఒక్కక్క కేసులో 3 (మూడు) సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ.2,000/-లు జరిమానా విధిస్తూ శిక్షను ఖరారు చేసారు.ఈ కేసును కె రామారావు అప్పటి సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అనపర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేశారు. తదనంతరం విచారణ బాధ్యతలను స్వీకరించిన ఎల్ శ్రీను నాయక్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కోర్టు కానిస్టేబుల్ డబ్ల్యూ పిసి-1482 రత్నకుమారి ద్వారా సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టి,కేసు బలంగా నిలబడేలా చర్యలు చేపట్టారు.అలానే అప్పటి బిక్కవోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బుజ్జి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ముద్దాయిని అరెస్టు చేశారు. కోర్టు కానిస్టేబుల్ డబ్ల్యూపీసీ మహాలక్ష్మి న్యాయస్థానంలో సాక్షులను ప్రవేశపెట్టారు.ప్రభుత్వ తరఫున వాదించిన రామచంద్రపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సునీల్ కుమార్ సమర్థవంతమైన వాదనలతో కేసును దృఢంగా నిలబెట్టి,ముద్దాయికి శిక్ష పడేలా చేయడంలో కీలక పాత్ర పోషించారు. నేరం రుజువు కావడంతో నిందితురాలికి వేర్వేరుగా మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటుగా రూ.2000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జీ ఆనంది తీర్పు ఇచ్చారు.పోలీస్ శాఖ, ప్రాసిక్యూషన్ సమన్వయంతో న్యాయం సాధ్యమైందని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో అనపర్తి పోలీస్ స్టేషన్, బిక్కవోలు పోలీస్ స్టేషన్ నిరంతరం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# కిర్లంపూడిలో బాల రాజుల బాబు ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం

బాల రాజు పేటలో భక్తిశ్రద్ధలతో బాలరాజుడికి ప్రత్యేక పూజలు







**కిర్లంపూడి, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయతీ పరిధిలో ఉన్న బాల రాజుపేటలో కర్రి కృష్ణ వ్యవసాయ క్షేత్రంలో వెలిసిన బాల రాజుల బాబు ఆలయం వద్ద బాల రాజుల బాబు పండుగ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలతో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుధవారం నాడు భక్తిశ్రద్ధలతో ఏకాహం నిర్వహించి,గురువారం సుమారు 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు మాట్లాడుతూ బాల రాజుల పండుగ ఘనంగా నిర్వహించిన కర్రి కృష్ణను,కమిటీ సభ్యులను అభినందించారు.కమిటీ సభ్యులు కంచి నాగేశ్వరరావు,సరిసే రాంబాబు,వేగి శ్రీను తదితరులు మాట్లాడుతూ కేజీ బియ్యం నుండి మొదలైన అన్న సంతర్పణ నేడు సుమారు 2 వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేయగలుగుతున్నామంటే బాల రాజుల బాబు కృపాకటాక్షాలతోనే అని అన్నారు.తమను కంటికి రెప్పలా కాపాడుకునే బాలరాజులు బాబు పండుగ ప్రతి ఏటా రెట్టించినా ఉత్సాహంతో చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.బాల రాజుల బాబు కృపతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

# నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే సత్యప్రభ ధ్యేయం బద్ది మణి రామారావు

**శంఖవరం, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** పత్తిపాడు నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యురాలు పరుపుల సత్యప్రభ రాజా నిరంతరం కృషి చేస్తున్నారని ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ బద్ది మణి రామారావు పేర్కొన్నారు. మండలంలోని నెల్లిపూడి గ్రామంలో తన స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సదుపాయాలు, కాల్వలు, విద్యుత్ సదుపాయాలు, సిమెంట్ రోడ్లు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ఎమ్మెల్యే సత్యప్రభ రాజా చొరవతో ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో నెల్లిపూడి గ్రామం నుండి కొంతంగి, జగ్గంపేట వయా శంఖవరం వరకు సుమారు ఆరు కిలోమీటర్ల మేర నాలుగు కోట్ల 7 లక్షల రూపాయల వ్యయంతో తారు రహదారి మంజూరు కావడం నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ రహదారి పూర్తయితే గ్రామీణ





ప్రాంతాల రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు అందరికీ ఇది ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బద్ది మణి రామారావు పేర్కొన్నారు. ఏ గ్రామం నుండి సమస్య వచ్చినా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా వినిపించి వాటికి తక్షణ పరిష్కారం చూపడం ఆమె ప్రత్యేకత అని కొనియాడారు.అలాగే భవిష్యత్తులో కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావాలని ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. రహదారులు, విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పత్తిపాడు నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బద్ది రమణ, మండల ఉపాధ్యక్షులు ఓలేటి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గోవిందు, నీటి సంఘం అధ్యక్షులు లావరాజు, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బద్దె రామకృష్ణ,బీజేపీ నాయకులు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెంలో సార్వత్రిక సమ్మె విజయవంతం



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ, రైతు, విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మె సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలో విజయవంతమైంది. స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతు, కార్మిక హక్కుల పరిరక్షణ, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు చేతిలో కీలుబొమ్మగా మరి కార్మికులు, రైతుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నేతలు హెచ్చరించారు. దేశవ్యాప్తంగా విస్తృత మద్దతుతో సార్వత్రిక సమ్మె విజయవంతమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వై వెంకట శివయ్య, గంగపాలెం శాఖ కార్యదర్శి మొగిలి వెంకటేశ్వర్లు, ఏఐటీయుసి ఆవుల యోగయ్య, మహిళా సంఘం కార్యదర్శి రవణమ్మ, విశ్వకర్మ కార్పెంటర్ యూనియన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సంఘీభావం.



**గోకవరం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు ఆర్టీసీ గోకవరం డిపో లో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మరియు సభ్యులు ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుచున్న సార్వత్రిక సమ్మె కు మద్దతుగా సంఘీభావం తెలుపుతూ ఉదయం ఫస్ట్ డ్యూటీ నుంచి రెడ్ బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరుకావడం,మరియు బోజన విరామ సమయంలో డిపో గేట్ ముందు మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో కమిటీ నాయకులు మాట్లాడుతూ - కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలను కుంటున్న నాలుగు లేబర్ కోడ్ బిల్లులను రద్దు చేయాలని, అలాగే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుకరణ ఆపాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, అలాగే ఆర్టీసీలో ఉన్న 12 డిపోలను ప్రైవేటుపరం చేయుటకు అమలు చేస్తున్న జీవోలను ఆపాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజున ప్రతి డిపోలోను భోజన విరామ సమయంలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కిరెడ్డి కృష్ణ, జిల్లా నాయకులు కవల రామకృష్ణ, డిపో సీనియర్ నాయకులు ప్రగడ ప్రసాద్, డిపో జాయింట్ సెక్రటరీ చీకట్ల వెంకటేష్, డిపో కోశాధికారి అల్లాడి వెంకన్న, డిపో అదనపు కార్యదర్శి ఎస్ ఆర్ కే దొర, గ్యారేజ్ కార్యదర్శి దేముడు శ్రీను మరియు యూనియన్ సభ్యులు పాల్గొని గేట్ మీటింగ్ జయప్రదం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగంపేట ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అత్యవసర వైద్య ఖర్చులకు, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సల కోసం ఎదురవుతున్న ఆర్థిక బాధలను తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించాలని జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిది అందిస్తున్నామని పేదవారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, పిట్ట అరుణ్, మారిశెట్టి రాధా, ఉండవల్లి చందు, గండే చినరాజు, కొత్తపల్లి సత్యనారాయణ నలమాటి ఆనంద్, నాని రాజు, ఆయిల్ స్వామి, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

# నేటి జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు రెండో దశ ధర్నాను జయప్రదం చేయండి

ఎస్ టి యు మార్కాపురం జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ఎస్ టి యు మార్కాపురం జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం శాఖ పిలుపుమేరకు రెండవ దశ లో భాగంగా నేడు మార్కాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయం జయప్రదం చేయవలసిందిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్ పిలుపునివ్వడం అయినది మేనిఫెస్టో ఇచ్చిన హామీలను ప్రభుత్వము స్పందించి వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడమైనది 30 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి కమిషనర్ నియమించాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని సరెండర్ లీవ్ బకాయిలను మంజూరు చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తీసుకొని రావాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం అయినది ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు డి రామదాసు రాష్ట్ర కౌన్సిలర్ ఎం పూర్ణయ్య జిల్లా కార్యదర్శి ఆర్ మాలకొండ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి డి తిరుపతి నాయక్ తావూరియా నాయక్ లక్ష్మీనారాయణ మురళి గోపాల్ జీ వెంకటేశ్వర్లు పార్థసారథి శ్రీనివాస్ రెడ్డి జీవీ నరసయ్య రవీంద్ర ఆంజనేయులు రాములు నాయక్ చెన్నకేశవులు ఎస్ కే కలాం సతీష్ తదితర ఉపాధ్యాయులు ఎస్టియు బాధ్యులు పాల్గొనడం అయినది.

# పశువులు మృతి... పట్టించుకొని పశు వైద్య సిబ్బంది .

**జి.మాడుగుల, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని కుంబిడిసింగి పంచాయతీ గుర్రాయి గ్రామంలో పశువులు వ్యాధులతో మృత్యువాత పడుతున్న ఘటనలు గ్రామస్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. వ్యవసాయానికి తోడుగా ఉన్న పశువులు ఒక్కొక్కటిగా మృతి చెందుతుండటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో గత కొద్ది రోజులుగా గేదెలు, ఆవులు ఆకస్మికంగా అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పశువులకు జ్వరం, నోరు నురగ రావడం, ఆహారం తినకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నప్పటికీ, పశు వైద్య సిబ్బంది గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందించడం లేదని ఆరోపిస్తున్నారు. సమాచారం ఇచ్చినా స్పందన లేదని, కనీసం పరిశీలన కూడా చేయలేదని స్థానిక సర్పంచ్ కృష్ణమూర్తి తెలిపారు. వ్యవసాయం సాగించేందుకు పశువులే ప్రధాన ఆధారం కావడంతో వాటి మృతి రైతుల కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని గ్రామస్తులు తెలిపారు. పశువుల మృతితో పాల ఆదాయం తగ్గిపోవడంతో పాటు, సాగు పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికే పంటలపై పెట్టుబడులు పెట్టిన రైతులు, పశువుల నష్టంతో మరింత ఆర్థిక భారం పడుతోందని వాపోతున్నారు. గ్రామంలో వ్యాధులు ఇతర పశువులకు వ్యాపించే ప్రమాదం ఉన్నందున తక్షణమే పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి, అవసరమైన మందులు, టీకాలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మృతి చెందిన పశు వులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పరిస్థితిని సమీక్షించి, తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కృష్ణమూర్తి, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సార్వత్రిక సమ్మెకు విఓఏల సంపూర్ణ మద్దతు

శంఖవరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

లేబర్ కోడ్స్ రద్దు -- కనీస వేతనాలు -- ఉద్యోగ భద్రత ప్రధాన డిమాండ్లు



**శంఖవరం, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా శంఖవరం మండల విఓఏలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా విఓఏలు పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకింగ్ సేవలు, స్త్రీనిధి రుణాల పర్యవేక్షణ, మహిళా మార్టుల నిర్వహణ, స్వావలంబన పథకాల అమలు వంటి కీలక బాధ్యతలను నిర్వహిస్తున్నప్పటికీ తగిన వేతనాలు, భద్రతా సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్త్రీనిధి ఇన్సెంటివ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసి సేవా నియమాలను స్పష్టత చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, ప్రజాసంపదను కాపాడాలని కోరారు. విఓఏలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విధుల నిర్వహణకు అవసరమైన మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు అందించి రీచార్జ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. అక్రమ తొలగింపులు, రాజకీయ వేధింపులు నిలిపివేయాలని, మహిళా మార్టుల్లో పొదుపు మహిళలు పెట్టిన పెట్టుబడులను తిరిగి సభ్యులకు చెల్లించాలని, స్వావలంబన అమౌంట్‌ను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం లేకుండా అధిక పనిభారం మోస్తున్న విఓఏలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో మండలానికి చెందిన విఓఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని సంఘ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నుండి జీ బుల్లెమ్మ,వై ఆశాజ్యోతి, ఆశ వర్కర్స్ లీడర్స్ పి మంగా,జి నూకరత్నం, వివో ఏ లీడర్స్ డి రత్నం,టీ మణి, మిడ్ డే మీల్ లీడర్స్ కె సింహాద్రి, దారాలమ్మ పాల్గొన్నారు.

# వైద్య సంస్థల్లో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలు చేయండి..!!

నంద్యాల ఎం.పీ డాక్టర్.బైరెడ్డి.శబరి..!!




**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కంద్ర ప్రభుత్వం అన్ని స్వయం ప్రతిపత్తి గల వైద్య సంస్థలలో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం అమలు చేయాలని,ఈ ధీర్గకాలిక సమస్యను పరిష్కరిండానికి పారదర్శక అంతర్ - సంస్థాగత బదిలీ విధానం ఏర్పాటు చేయాలని గురువారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి లోక్‌సభలో జీరో అవర్‌లో పార్లమెంట్ దృష్టికి తెచ్చారు.లోక్ సభలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయంప్రతిపత్తి వైద్య సంస్థలలో పనిచేస్తున్న ఆరోగ్య సంరక్షణ నిపుణులకు,ముఖ్యంగా మహిళలకు,ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానం లేకపోవడం బాధేస్తోందని అన్నారు.డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డాప్ట్) మార్గదర్శకాలు ఉన్నప్పటికీ,ఉమ్మడి విధానం లేకపోవడం వల్ల చాలా మంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి తమ జీవిత భాగస్వాముల నుండి విడివిడిగా జీవించాల్సి వచ్చిందని,దీనివల్ల రాజీనామాలు,వృత్తిపరమైన అస్థిరత,పరోక్ష లింగ వివక్షకు దారితీసిందని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి లోక్ సభ దృష్టికి తెచ్చారు.కేంద్ర ప్రభుత్వాన్ని అన్ని స్వయంప్రతిపత్తి గల వైద్య సంస్థలలో ఏకరీతి జీవిత భాగస్వామి బదిలీ విధానాన్ని అమలు చేయాలని,ఈ దీర్ఘకాలిక కష్టాన్ని పరిష్కరించడానికి పారదర్శక అంతర్-సంస్థాగత బదిలీ విధానాన్ని ఏర్పాటు చేయాలని లోక్ సభలో నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కోరారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ..





**శ్రీశైలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తుల సౌకర్యాలను మరియు బందోబస్తు ఏర్పాట్ల గురించి తెలుసుకునేందుకు శ్రీశైల క్షేత్రం నందు లడ్డు కౌంటర్, శివాజీ గోపురం, అమ్మవారి దేవాలయం, గుడి లోపలి ప్రదేశంలోనే వివిధ ప్రాంతాలు, నాగుల కట్ట, చంద్రావతి కళ్యాణ మండపం, ఎగ్జిట్ ఎంట్రన్స్, హరిహరరాయ గోపురం,మొదలగు ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

# ప్రత్తిపాడు మండలంలో పలువురిని పరామర్శించిన చేసిన మురళీ కృష్ణంరాజు

కాకినాడ నాగాయమ్మ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం





**ప్రత్తిపాడు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో కష్టంలో ఉన్న నిరుపేదలకు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్,ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,వైసీపీ నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన కాకినాడ నాగాయమ్మ ఇటీవల అకాల మరణం చెందతో విషయం తెలుసుకున్న ముదునూరి గురువారం నాగయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.5000 ఆర్థిక సాయం అందించారు.అలాగే ఒమ్మంగి గ్రామానికి చెందిన కరణం నాగమణి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ధర్మవరం గ్రామానికి చెందిన బావిశెట్టి రాఘవ,బొల్లు రాజేష్ రోడ్డు ప్రమాదంలో...

# ఆర్థిక అవగాహనతోనే బలమైన సమాజ నిర్మాణం






**శంఖవరం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రజల్లో ఆర్థిక జాగృతి పెంపొందించడమే లక్ష్యంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (=దీ×) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్--2026 కార్యక్రమం భాగంగా తునిలోని ఏపీఎం కార్యాలయంలో బ్యాంక్ కరస్పాండెంట్ లతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకింగ్ వ్యవహారాలు, డిజిటల్ లావాదేవీలు, కేవైసీ ప్రాముఖ్యత, ఆర్థిక మోసాల నివారణ, పొదుపు అలవాటు, ప్రభుత్వ పథకాల వినియోగం వంటి అంశాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రీజినల్ హెడ్ బి.జి.ఆర్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో డిజిటల్ బ్యాంకింగ్ విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేవైసీ విధానం ప్రతి ఖాతాదారుడికి తప్పనిసరి అని, ఆధార్, పాన్ కార్డు, మొబైల్ నంబర్ వంటి వివరాలు బ్యాంక్‌లో సరిగ్గా నమోదై ఉండాలని తెలిపారు. వివరాలు అప్డేట్ చేయకపోతే ఖాతా లావాదేవీలకు అంతరాయం కలగవచ్చని హెచ్చరించారు. ఇక డిజిటల్ మోసాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ాూ,ూవీ పిన్, బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, అపరిచిత లింకులు, కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా చిన్న వయసు నుంచే పొదుపు అలవాటు పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్‌లో ఆర్థిక భద్రత సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పలు సంక్షేమ పథకాలు, బీమా, పెన్షన్ పథకాల గురించి తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. “డబ్బు సంపాదించడం ఒక విజయం అయితే, దాన్ని కాపాడుకోవడం నిజమైన జ్ఞానం” అని పేర్కొంటూ, యువత ఆర్థిక విషయాల్లో చైతన్యవంతులైతే కుటుంబాలు, సమాజం, దేశం ఆర్థికంగా బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ రవి,ఎల్ డి ఎం సి హెచ్ ఎస్ వి ప్రసాద్, ఎఫ్ఐ శ్రీనివాస్, ఏపీఎం సత్తిబాబు, ఎఫ్ఎల్‌సిసి వి. శ్రీను, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు రమణబాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులు శబరిమళకు ప్రయాణం





**డోన్ ప్రతినిధి గణేష్,ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలో ని తత్వమసి అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారులు 41 రోజులు భక్తి శ్రద్ధలతో దీక్షని పూర్తి చెసి గురుస్వామి చేత ఇరుముడి కట్టుకొని శబరిమళకు బయలుదేరారు.ప్రతి నెల శబరిమళ అయ్యప్ప స్వామి ఆలయం 5 రోజులు వివిధ రకాల పూజలు కోసం తెరిచి ఉంటుందని గురుస్వామి తెలిపారు..

# ప్రత్తిపాడులో కార్మికుల సమ్మె జయప్రదం







**ప్రత్తిపాడు, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రత్తిపాడు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి అల్లూరి సీతారామరాజు సెంటర్లో మానవహారం చేసి అనంతరం మెయిన్ రోడ్డు మీదగా పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు,ఈ సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆర్.రామలింగేశ్వరరావు,మండల గౌరవ అధ్యక్షులు జి.ఎస్ ప్రసాద్ బాబు,ప్రధాన కార్యదర్శి ఎం.వి రమణ,ఎపిఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సత్యనారాయణ,మండల తాలూకా నాయకులు ఆర్.రాంబాబు మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం కార్మికులకు తీరణ అన్యాయం చేసిందని,కార్మికులకు సమస్యలు పరిష్కరించే విధంగా చట్టాలు ఉండాలని అంతే తప్పితే కార్మికుల పొట్ట కొట్టే విధానాలు కాదని ఈ సందర్భంగా వారు అన్నారు.జాతీయ కనీస వేతనం 178/-రూపాయలు నిర్ణయించడం అంటే కార్మికుల శ్రమ దోపిడీ చేయడమే అన్నారు.ఏ రంగంలో పనిచేసిన కార్మికులకైనా కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు.అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని,సొంత గనులు కేటాయించాలని,అలాగే రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి చట్టం చేయాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబి-జీరాంజీ బిల్లును రద్దుచేసి 2005లోని తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి రోజుకి కూలి 600 రూపాయలు ఇవ్వాలని,ప్రతి కుటుంబానికి రెండు వందల రోజు ఉపాధి కల్పించాలని సందర్భంగా అన్నారు.కార్మికుల లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ డిమాండ్లతో ఈ సమ్మె నెరవేర్చడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.బ్రిటిష్ నాటి కాలంలో పోరాడు సాధించుకున్న 8 గంటల పని చట్టాన్ని పోరాడు సాధించుకున్నామని కానీ ఈరోజు ఈ లేబర్ కోడ్స్ వల్ల 12 గంటలు చేయవలసి వస్తుందని కార్మికుడికి ఎటువంటి పని భద్రత లేకుండా పోతుందని సందర్భంగా వారు అన్నారు.ఈ విధానాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసి లేబర్ కోడ్లు నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు నిట్ల శ్రీను,శీరం సత్తిబాబు,పోసపల్లి రమణ ,బి.రాంబాబు,కె సతీష్ కుమార్,జి.కామేశ్వరరావు,పి.రాజు,మరియా,సిహెచ్ భవానీ, జి.శ్రీవెంకటలక్ష్మి,పద్మ ,అచ్చిరాజు,జ్యోతి,అను,దుర్గ మంగ,పార్వతి,సావిత్రి,వరలక్ష్మి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల కు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభు త్వం ,నాలుగు లేబర్ కోడ్ లను తక్షణ మే రద్దు చేయాలి

రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షు లుపి.రామచంద్రయ్య

సిపిఎం జిల్లా కార్యదర్శి గౌసుదేశాయ్.





**పత్తికొండ ఫిబ్రవరి 12 అఖండ భూమి న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న ప్ర భుత్వం కార్పొరేట్ లకు కొమ్ము కాస్తుం దని,నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సం ఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామ చంద్రయ్య,సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ లు అన్నారు.దేశ వ్యాప్త సార్వ త్రిక సమ్మెలో భాగంగా కర్నూలు జిల్లా పత్తికొండలో గురువారం ఏఐటీయూసీ, సీఐటీయూ,వాటి అనుబంధ కార్మిక సం ఘాల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్ర హం దగ్గర ప్రధాన రహదారిలో సభ కా ర్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా హాజరైన కార్మికులు,అంగన్వాడీ, ఆ యా,ఆశ,స్కీమ్,వర్కర్స్,రైతులు, కూలీ లు, ఎన్.జి.ఓ.లు ను ఉద్దేశించి పి. రా మచంద్రయ్య,గౌస్ దేశాయ్ లు మాట్లా డుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎ న్.డి.ఎ.ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించరు. దే శానికీ స్వాతంత్ర్యం రాకముందు అనేక మంది కార్మికులు తమ ప్రాణాలను అ ర్పించి,రక్తా తర్పణం పోరాడి సాధించు కున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం ర ద్దు చేసి కార్మిక హక్కులను కాలరసింద ని,కార్మికుల హక్కులను హరించి అనగ తొక్కలని నాలుగు నల్ల చట్టాలును తీ సుకురావడం చాలా దుర్మార్గం అన్నా రు.కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభు త్వం అదాని, అంబానీ ఇతర పెట్టుబడి దారుల,కాంట్రాక్టర్ల ప్రయోజనాలు, లా భాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 2019-2020 సంవత్సరాలలో తీ సుకోని వచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను కార్మికుల నెత్తిన రుద్దెందుకు ప్రయ త్నం చేస్తున్నాదని చెప్పారు.ఈ చట్టాల ను నిశితంగా పరిశీలిస్తే దేశంలోని కార్మి కవర్గాన్ని ఆధునిక బానిసలుగా తయా రు చేసేందుకే అని స్పష్టంగా తెలుస్తుం దిని తెలిపారు.ప్రజలంతా కరోనా కల్లో లంతో అల్లాడుతున్న సమయంలో కేంద్ర సర్కార్ ఈ చర్యకు పాల్పడ్డదని చెప్పా రు.కేంద్ర సర్కార్ నాలుగు లేబర్ కోడ్ ల లో ఒకటైన వేతనాలకోడ్ ను 2019 లో నే పార్లమెంట్ లో అమోదించారని తెలి పారు.మిగతా మూడు కోడ్ లు అయి నా పారిశ్రామిక సంబంధాల కోడ్,సామా జిక భద్రత కోడ్, విధి నిర్వహణలో భద్ర త,ఆరోగ్యం,పని పరిస్థితుల కోడ్ లను 2020లో పార్లమెంట్ లో ఎటువంటి చ ర్చకు అవకాశమివ్వకుండా,ప్రతిపక్ష పా ర్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు స భను బాయ్ కాట్ చేసిన సందర్భంలో ఏకపక్షంగా,నిరంకుశంగా అమోదించార ని అరోపించారు.లేబర్ కోడ్ ల రూపం లో కార్మికవర్గం పై సాగుతున్నదాడిని అ ర్థం చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కేంద్రం గుట్టుచప్పుడు కాకుండా తెచ్చిన ఈ లే బర్ కోడ్ ల గురించి పూర్తి స్థాయిలో అ ధ్యయనం చెయ్యాల్సిన అవసరం ఉం దన్నారునాలుగు కోడ్ లలో పారిశ్రామిక సంబంధాల కోడ్ చాలా కీలకమైనది.ఈ కోడ్ "ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్"ను చట్టబద్ధం చేసిందని,దీనితో శాశ్వత ఉ ద్యోగాల వ్యవస్థ స్థానంలో తాత్కాలిక ఉద్యోగాల వ్యవస్థను నెలకొల్పటానికి బాటలు వేసింది.రెగ్యులర్ ఉద్యోగ భద్ర తకు ముప్పు తెచ్చిందన్నారు.ఈ విధా నంలోయజమాని,కార్మికుడు కుదుర్చు కున్న రాత పూర్వకమైన ఒప్పందం ప్ర కారం నిర్ణయించ బడిన కాలనికి పనిలో పెట్టుకుంటారుఅన్నారు.ఒప్పంద కాలం ముగిసిన వెంటనే ఉద్యోగం నుండి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే తొలి గించవచ్చుని,యాజమాన్యాలకు కార్మి కులను ఆధునిక బానిసలుగా ఉంచేం దుకు ఈ "ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయి మెం ట్" పద్ధతి దారి తీస్తుందని ఆవేదన వ్య క్తం చేసారు.ఈ పారిశ్రామిక సంబంధాల కోడ్ ప్రకారం సూపర్ వైజర్ గా నియ మించబడి నెలకు 18,000 రూపాయ లు జీతం దాటిన వారు కార్మిక కేటగిరి లోకి రారుఅని,అంటే వీరికి ఉన్న అనేక కార్మిక హక్కులు రద్దు చేసి యాజమా న్యలకు ప్రయోజనం చేకూర్చడమే అవు తుందన్నారు.ప్రభుత్వ రంగసంస్థలు మ రియు అనేక ప్రైవేట్ కంపెనీలలో నెలకు 18వేల కంటే ఎక్కువ జీతం పొందుతు న్న కార్మికులు చాల ఎక్కువ సంఖ్యలో ఉంటారని,వీరిని చట్ట పరిధి నుండి మి నహాయించడం వలన కార్మికులకు ఉ న్న హక్కులను కోల్పోతారని,దీనితో వారి ఉద్యోగ భద్రత కూడ రద్దు అవు తుందని చెప్పారు.ఇంకా కోడ్ లో ఉన్న 10వ అధ్యయనం ప్రకారం 300గానీ, అంత కన్నా తక్కువ ఉన్న కార్మిక సంస్థ లు ప్రభుత్వ అనుమతి లేకుండా కార్మి కులను తొలిగించవచ్చు.ఇది కార్మికుల కు తీవ్రమైన అభద్రతను కల్గిస్తుంది. పా త చట్టం ప్రకారం కార్మికులు సమ్మె నోటీ సు ఇచ్చిన 14రోజులలోగా సమ్మె చె య్యకూడదు.కానీ ఈ కోడ్ ప్రకారం కా ర్మికులు సమ్మె నోటీసు ఇచ్చిన 60రోజు లలోగా సమ్మె చెయ్యకూడదు.ఇది కార్మి కుల తమ డిమాండ్లను నెరవేర్చు కోవ దానికి ఉన్న శక్తి వంతమైన సాధనాన్ని బలహీన పరచడమే అవుతుంది.ఈ కో డ్ కార్మిక యూనియన్ విషయంలో కూ డా అనేక ఆంక్షలు విధించడం జరిగింది. ట్రేడ్ యూనియన్ 1926 ప్రకారం కార్మిక యూనియన్ లో బయట వ్యక్తులు 50 శాతం మంది బయటి వ్యక్తులు ఉండవ చ్చు.కానీ ఈ కోడ్ ప్రకారం ఆఫీస్ బేరర్ల లో మూడోవంతు లేదా ఐదుగురు మా త్రమే బయటి వ్యక్తులు ఉండాలనే పరి మితులు విధించడం జరిగింది. బయటి వ్యక్తులను అయితే యాజమాన్యం బెది రించడం సాధ్యం కాదు.అందుకే పరిమి తులను విధించడం జరిగింది మొత్తంగా ఈ కోడ్ ను పరిశీలిస్తే కార్మికులకు ఉన్న కీలకమైన అన్ని హక్కులను కాలరాయ డానికి తీసుకొచ్చారని అర్థమవుతుంది

2)సామాజిక భద్రత కోడ్.సామాజిక భ ద్రత కోడ్ వలన చాలమంది కార్మికులు పింఛన్,ఈఎస్ఐ,పీఎఫ్ వంటి ప్రయోజ నాలు అందే అవకాశాలు తగ్గిపోతాయి. అసంఘటిత కార్మికుల సంక్షేమం గురిం చి నిర్దిష్టమైన పథకం కానీ అందుకు త గిన నిధుల గురించి ఈ కోడ్ లో పేర్కొన కపోవడం చాలా అన్యాయం.ఈ సామా జిక భద్రత కోడ్ ప్రకారం ప్రస్తుతం ఉన్న 10 మంది కార్మికులు ఉన్న సంస్థలను కూడ ఈపీఎఫ్ వర్తింప చెయ్యాలనే పద్ద తిని పక్కకు పెట్టి 20 అంతకుమించి ఉ న్న కార్మికులు ఉన్న సంస్థలకే ఈపీఎఫ్ వర్తింపజేయ్యాలని పేర్కొనడం వలన చాలా మంది కార్మికులు ఈపీఎఫ్ పరిధి లోకి రాకుండా పోయే ప్రమాదం ఉంది ఉద్యోగుల ప్రావీడెంట్ ఫండ్(పీఎఫ్) య జమాని,ఉద్యోగి వాటాలను 10శాతం కు తగ్గించడం వలన ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత తీసుకునే పీఎఫ్ డబ్బులు త గ్గుతాయి.ఈ సామాజిక భద్రత కోడ్ లో పేర్కొన్న అంశాలు యాజమాన్యంకు ల బ్ధి చేకూర్చి,కార్మికుడి సంక్షేమాన్ని అంద ని ద్రాక్షగా మార్చాబోతున్నాయి అని అ ర్థం అవుతుంది.3)వేతనాల కోడ్ వేత నాలకోడ్ ను2019లోపార్లమెంట్ అ మోదించింది కానీ కనీస వేతనం నిర్ణ యించడానికి ఒక ప్రాతిపదిక కూడ లే దు.1957 లో జరిగిన 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కుటుంబ సభ్యుల సం ఖ్య, కుటుంబ అవసరాల ప్రాతిపదికగా కనీస వేతనం నిర్ణయించే పార్ములాని సి పారసు చేసింది.2016 నుండి అమలు లోకి వచ్చిన 7వ పే కమిషన్ ప్రకారం క నీస వేతనం18000 వేల రూపాయలు. దీనిపైన తేది 1-7-2024 నాటికీ 53 శా తం డీఏనీ కలిపితే కనీస వేతనం 27,5 40 రూపాయలు అవుతుంది.కానీ కనీ స వేతనం ఎంత ఉండాలో చెప్పేందుకు కేంద్ర సర్కార్ ఒక నిపుణల కమిటీనీ ని యమించిడం జరిగింది.జులై 2019లో ఈ కమిటీ సీఫారసు ఆధారంగా కార్మికు డికి కనీస వేతనం రోజుకు178 రూపా యలు,నెలకు 4,628 రూపాయలు మా త్రమే.ఈ మాత్రం వేతనంతో జీవించడం ఎలా సాధ్యమో పాలకవర్గాలకే తెలియా లి.పాత చట్టం ప్రకారం కార్మికుడు రోజు కు 8గంటలు పని చెయ్యాలి.ఈ కోడ్ ప్ర కారం 9గంటలు పనిచెయ్యాలి.ఇది అం తర్జాతీయ కార్మిక సంస్థ కన్వెన్షన్ లో పే ర్కొన్నవారానికి 48గంటల పని దినాల కు విరుద్ధం.ఈ లేబర్ కోడ్ లో ఉన్న అం శాలు పూర్తిగా కార్మికులను శ్రమదోపిడీకి గురించేయ్యడానికే అని అర్థం అవుతుం ది.4) వృత్తి పరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్స్ కోడ్ ఎక్కువ మంది కార్మికులను వృత్తి పరమైన,భద్రత ఆరో గ్యం మరియు పని పరిస్థితులకు సం బందించిన రక్షణల నుండి యాజమా న్యాలు తప్పుకోవడానికి ఈ కోడ్ అవ కాశం కల్పిస్తున్నది.ఇప్పుడున్న కాంట్రా క్టు లేబర్ చట్టం ప్రకారం 20లోపు కార్మి కులు ఉన్న కాంట్రాక్టర్ లైసెన్స్ తీసుకో వాల్సిన అవసరం లేదు.కానీ ఈ కోడ్ ప్రకారం 50 మంది లోపు ఉన్న కార్మికు లు ఉన్న కాంట్రాక్టర్ లైసెన్స్ తీసుకోవా ల్సిన అవసరం లేదు.లైసెన్స్ లేని కాం ట్రాక్టర్ ను చట్టం ప్రకారం కార్మికులకుల భించే హక్కులను అమలు చెయ్యాలని డిమాండ్ చేయలేము.కాబ్బటి ఎక్కువ మంది కాంట్రాక్టు కార్మికులకి హక్కులు, ప్రయోజనాలు లభించవు.ఇప్పుడు ఉ న్న కాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం రెగ్యు లర్ ఉద్యోగితో సమానంగా కాంట్రాక్టు కా ర్మికులకు సమాన వేతనం ఇవ్వాలి.కానీ ఈ కోడ్ లో దీని ప్రస్తావనే లేదు.మహి ళా కార్మికుల సంక్షేమం,రక్షణ గురించి స రైన విధానం రూపొందించలేదు.కావున ఈ కోడ్ లో పేర్కొన్న అంశాలు కార్మికుల కు ఎలాంటి ప్రయోజనాలు కల్పించ లే వు.పెట్టుబడి దారులు,కాంట్రాక్టర్ల ప్రయో జనాలు, లాభాల కోసం కార్మికవర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేం దుకు తీసుకోని వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లరద్దు చెయ్యాలని,దేశంలోని కార్మి కులు,కార్మికుల సంఘాలు చేస్తున్న ప్రతి పోరాట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భా గస్వామ్యం కావాల్సిన అవసరం ఉంద ని అన్నారు.సమ్మెను ఉద్దేశించి కార్యద ర్శి ఎన్.కృష్ణయ్య, రైతు సంఘం తాలూ కా కార్యదర్శి బి సురేంద్ర కుమార్,సిపి ఐ సిపిఎం మండల కార్యదర్శులు యు. కారుమంచి,వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లా డుతూ గ్రామపంచాయతీ కార్మికులు చె త్త చెదారం మధ్య పని చేస్తూ తమ ఆ రోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శు భ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరి ష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా ప్రభుత్వం పనులు చేయించుకుంటుం దని అన్నారు.గ్రామపంచాయతీ కార్మి కులకు ప్రతి నెల నెల జీతం చెల్లించుట కు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయిం చాలని అదేవిధంగా సమాన పనికి స మాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల చట్టాన్ని అమలు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,పిఎఫ్, ఈ ఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పిం చాలని పదవి విరమణ బెనిఫిట్ కింద5 లక్షలు ఇవ్వాలని అదేవిధంగా కార్మికు లు పదవి విరమణ పొందిన, మరణించి న వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అ వకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దశాబ్ద కాలం పాటు పోరాటం చేసి సా ధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడలు తీసుకురావటానికి తీవ్రం గా వ్యతిరేకించారు కార్మికులు రోజు 8 గంటల పని దినాన్ని 12 గంటలు చేయ డాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు ఉన్న చట్టాలను యథావిధిగా ఉంచాల ని గత సంవత్సరం నవంబర్ 21 అమ లు లోకి కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశా రు.ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకు లు జి. నెట్టేకాంటయ్య, గోపాల్ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని సంఘల నాయకులు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణకు గోదావరి పుష్కరాల నిధి నుండి ఐదు కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి వినతి





**కాకినాడ జిల్లా జగ్గంపేట అమరావతి ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం (జియ్యాన్న) ఆలయ పునరుద్ధరణకు గోదావరి పుష్కరాల నిధి నుండి 5 కోట్లు మంజూరు చేయాలని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వినతిపత్రం అందజేసిన ఆలయ ధర్మాధికారి జనార్ధన వరాహ నరసింహమూర్తి ఆచార్యులు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దాపర్తి సీతారామయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిని అనుకుని దాదాపు 700 సంవత్సరాలు పూర్వం నుండి భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి (జియ్యాన్న మఠం) అభివృద్ధికి ఆలయం పునర్ధారణకు గోదావరి పుష్కరాలు 2027 నిధుల నుండి ఐదు కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతి పత్రం అందజేశామని సెక్రటేరియట్లో ఆమోదముద్ర వేసి తీసుకున్నారని వారి తెలియజేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో 80 సంవత్సరాలుగా ఉన్నప్పటికీ ఎక్కడ మరమ్మతులు కానీ పునరుద్ధరణ కానీ నోచుకోలేదని 12 సంవత్సరాల క్రితం అప్పటి పుష్కరాల అప్పుడు పది లక్షల రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు కేటాయించడంతో చిన్నచిన్న పనులు పూర్తి చేసుకుందామని మళ్లీ ఇప్పుడు పుష్కరాలు రావడం ప్రాచీన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించడంతో అందులో తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కూడా చేర్చి నిధులు కేటాయించి ఆలయ పునరుద్ధరణకు సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ను కోరామని చైర్మన్ దాపర్తి సీతారామయ్య, నరసింహమూర్తి ఆచార్యులు అన్నారు.

# 2026-27 ఐదు నెలల ఆర్థిక బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న శాసనసభ్యులు గొల్లపల్లి...



**యానం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశాల్లో యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస పాల్గొన్నారు.. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఓట్ ఆన్ అకౌంట్' బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.ఈసమావేశములో యానం శాసనసభ్యులు గొల్లపల్లి మరియు కళ్యాణ సుందరం యానంలో ముఖ్య సమస్యగా ఉన్న ప్రజాపనులశాఖలో పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్ మరియు ఎఫ్.టి.సి.ఎల్.ఆర్ పదోన్నతి మరియు జీతాలు పెంపుకోసం ప్రస్తావించడం జరిగింది అదేవిధంగా గెస్ట్ టీచర్లు మరియు మిల్క్ బాయిలర్ విధులు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని కోరడం జరిగింది.. ఇప్పటికే గతఅసెంబ్లీ సమావేశాల్లో చెప్పిన విధంగా బి.జె.పి మరియు ఎన్.ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా 18 ఏళ్ళు నిండిన మహిళలకు మహిళా శక్తి పథకం కింద 1000 రూపాయల నుండి 2500 రూపాయలు పెంచడం జరిగిందని శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు. రాబోయే రోజుల్లో బి.జె.పి ప్రభుత్వం కేంద్రం నుండి అనేక నిధులు మంజూరు చేసి పుదుచ్చేరిరాష్ట్రం మరియు యానాం నియోజకవర్గంలో అభివృద్ధికి దోహదపడుతుందని గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కోటప్పకొండకు ముస్తాబు అవుతున్న గణపవరం గ్రామ ప్రభ..





**చిలకలూరిపేట ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో వారం రోజుల నుండి గ్రామ యువకులు ఎంతో శ్రమించి కష్టపడి కోటప్పకొండకు ప్రభను సిద్ధం చేస్తున్నారు.పార్టీలకు అతీతంగా ప్రప్రథమముగా గ్రామ ప్రభను ఏర్పాటు చేస్తున్నారు .ఈ సందర్భంగా నాదెండ్ల గ్రామంలో కొలువై ఉన్నటువంటి నందికుంట విఘ్నేశ్వరుని పూజలు చేసి విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతోకోటప్పకొండకు ముస్తాబవుతున్నటువంటి గ్రామ ప్రభను అత్యంత భక్తిశ్రద్ధలతో భాజా భజంత్రీలతో డప్పుల వాయిద్యాలతో కోలాహలంగా శోభాయమానంగా విద్యుత్ కాంతులతో కళ్ళు మిరిమిట్లు కొలిపే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ వంతు బాధ్యతను చేయూతను అందిస్తున్నారు. గ్రామంలోని పెద్దల సహకారంతో అండదండలతో వారి సూచనల మేరకు మొట్టమొదటిసారిగా కోటప్పకొండకు విద్యుత్తు కాంతితో కూడిన ప్రభను ఏర్పాటు చేయటము గ్రామ ప్రజలందరూ కూడా ఆనందోత్సాహాలతో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రభ నిర్వాహక కమిటీ గ్రామంలో ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు అలాగే కోటప్పకొండకు వెళ్లిన దగ్గర్నుంచి గ్రామానికి వచ్చే వరకు కూడా యువతీ యువకులు వారి యొక్క సహాయ సహకారం అందించవలసినదిగా మరి మరి కోరుతున్నారు

# ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం.... జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగంపేట ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అత్యవసర వైద్య ఖర్చులకు, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సల కోసం ఎదురవుతున్న ఆర్థిక బాధలను తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించాలని జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా వైద్యం చేయించుకున్న వారికి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తున్నామని పేదవారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, పిట్ట అరుణ్, మారిశెట్టి రాధా, ఉండవల్లి చందు, గండే చినరాజు, కొత్తపల్లి సత్యనారాయణ నలమాటి ఆనంద్, నాని రాజు, ఆయిల్ స్వామి, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీల అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం చేకూర్చాలి

కోటనందూరు మండల బూత్ కమిటీలు అబ్జర్వర్ కొత్త కొండబాబు

మాజీ మంత్రి యనమల రామకృష్ణుడిని కలిసి బూత్ కమిటీల బలోపేతంపై చర్చించారు.



**కాకినాడ జిల్లా జగ్గంపేట,తుని ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** తుని నియోజకవర్గం కోటనందూరు మండలం బూత్ కమిటీల అబ్జర్వర్ వెళ్లిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొత్తకొండబాబు) ముందుగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సీనియర్ టిడిపి నాయకులు యనమల రామకృష్ణుడిని తేటగుంట క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి బూత్ కమిటీల బలోపేతంపై చర్చించారు. అనంతరం కోటనందూరు మండలంలోని ముఖ్య నాయకులు తుని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్బాయి, తలుపులమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ గాడి రాజబాబు, మేడికొండ నూకరాజు, కోటనందూరు గ్రామ ముఖ్య నాయకులు అంకంరెడ్డి రమణ తదితరులను కలిసి టిడిపి బూత్ కమిటీల బలోపేతంపై చర్చించారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని బూత్ స్థాయి నుంచి సంస్థగతంగా బలోపేతం చేసుకోవాలని రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరు కృషిచేసి రాష్ట్రంలో కూటమి పార్టీలకు తిరుగు లేదని నిరూపించాలని ఆయన అన్నారు.

# తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు.



**కొయ్యూరు, అల్లూరు జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల నూతన తహసీల్దార్ గా నియమితులైన మురళీబాబు ను అంతాడ పంచాయితీ సర్పంచ్ సుర్ల చంద్రరావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు పలువురు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మురళీబాబు కు పుష్ప గుచ్ఛం అందించి దుశాలువాతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు సర్పంచ్ చంద్రరావు మాట్లాడుతూ తమ పంచాయితీ లో కొన్ని గ్రామాల భూములకు పట్టాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. అలాగే మారుమూల నున్న టెంకలపనుకు ఇతర ప్రాంత గ్రామాలకు వెళ్లేందుకు రోడ్ల సౌకర్యం, ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన వీటిని పెమెంట్లు అందిల్సాలి ఉందని వారంతా తహసీల్దార్ మురళీబాబు కు తెలియజేసారు. వీటిపై సానుకూలంగా స్పందించి వాటినీ పరిష్కారం చేసేందుకు తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు తెలిపారు.

# నూతన ఎస్ ఐ ను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం మంప పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ ఐ గా నియమితులైన సిదరి శ్రీనివాస్ ను మండల అధ్యక్షులు కాకురి చంద్రరావు, మాజీ జడ్పీటీసీ గాడి శ్రీరామ్మూర్తి, మండల టీడీపీ యూత్ సూరబోయిన చిన్నిబాబు, స్థానిక సర్పంచ్ లు పిటా సింహాచలం, మాకాడ బాలరాజు, అరకు ఐ టీడీపీ కార్యదర్శి కురుజు శ్రీను బాబు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన ఎస్ ఐ కు పుష్ప గుచ్ఛం అందించి దుశాలువ తో సన్మానం చేశారు. అనంతరం మండల పార్ట్ అధ్యక్షులు కాకురి చంద్రరావు మాట్లాడుతూ మండల పరిధిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్న వారి పేర్లు తెలిపి సాధారణంగా చోటు చేసుకునే సమస్యలు, పలు మారుమూల గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలు రోడ్లు, సరైన ఫోన్ సౌకర్యం, రహదార్లు నేటికీ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న సాధారణ పరిస్థితులను నూతన ఎస్ ఐ కు తెలియజేసారు. అలాగే మండలానికి నియమితులైన నూతన తహసీల్దార్ మురళీబాబు ను టీడీపీ నాయకులు బృందం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఆయనకు పుష్ప గుచ్చాం అందించి దుశాలువ తో సన్మానం చేశారు.

## త్రిపురాంతకేశ్వర దేవాలయం పాలకమండలి సభ్యునిగా డైరెక్టర్..నానా నాగేశ్వరరావు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** అత్యంత ప్రతిష్టాత్మకమైన,శతాబ్దాల చరిత్ర కలిగిన త్రిపురాంతకేశ్వర ,శ్రీ మత్ బాల త్రిపురసుందరిదేవి దేవాలయాల పాలకమండలి సభ్యుని డైరెక్టర్ గా నానా నాగేశ్వరరావు నియమించబడ్డారు. యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యర్రగొండపాలెం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న కార్యదక్షులు గూడూరి ఎరిక్షన్ బాబు కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నా నియామకానికి సహకరించిన ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులకు,ఎర్రగొండపాలెం బ్రాహ్మణ సంఘం నాయకులకు నా ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ హర్ష టీ టైమును ప్రారంభించిన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు





**కాకినాడ జిల్లా కోటనందూరు మండలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కోటనందూరు మండల కేంద్రంలో గురువారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త వెలగా వెంకట కృష్ణారావు చేతుల మీదుగా కోటనందూరు గ్రామంలో శ్రీ హర్ష టీ టైమును ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఇటువంటి రంగాల్లోకి రావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ప్రభుత్వం చిరు వ్యాపారులకు వెలుగు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని యువత చెడు వ్యసనాలకు లోబడకుండా స్వయం ప్రతిపత్తిన జీవించడానికి ఇది ఒక మార్గదర్శకం అవుతుందని యువతకు ఆదర్శంగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రుత్తల శ్రీనివాస్ బోడపాటి సత్యనారాయణ నిమ్మది సత్యనారాయణ జాన్ ముప్పిడి జమీలు తదితరులు పాల్గొన్నారు

## విజయవాడలో ఏపీఆర్డిసి బోర్డు మీటింగ్లో పాల్గొన్న డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ)

### ఎమ్మెల్యే సత్యప్రభ సూచనలతో పలు రోడ్లకు నిధులు కేటాయించాలని చైర్మన్,ఎండిలకు వినతిపత్రం



**ప్రత్తిపాడు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) చెప్పారు. విజయవాడలో జరిగిన ఏపీఆర్డిసి బోర్డు మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రహదారులను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించాలని చైర్మన్ ప్రగడ నాగేశ్వరావుకు,ఎండి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభ దశాబ్దాల కాలంగా నియోజకవర్గంలో అద్వాన స్థితిలో ఉన్న రోడ్లను వివిధ శాఖల సమన్వయంతో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. అభివృద్ధికి నోచుకోని మరిన్ని రహదారులను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించేలా బోర్డు మీటింగ్లో ప్రస్తావించాలని ఎమ్మెల్యే అన్నట్టు వెన్నా శివ తెలిపారు. వినతి పత్రం ఇవ్వడం జరిగిందని చైర్మన్,ఎండిలు సానుకూలంగా స్పందించారని శివ స్థానిక మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,కత్తిపూడి టౌన్ అధ్యక్షులు కేలంగి జన,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు, కంచిబోయిన శ్రీను,సీనియర్ నాయకులు కొయ్యా రమణ, మజాల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యం అందని ద్రాక్ష.....?

### వైద్య అధికారులు మాయాజాలం

### వైద్య అధికారులు సమయపాలన ఎక్కడ....?

### వైద్య అధికారులకు సూపర్వైజర్లు సిబ్బంది అడుగులకు మడుగులు

### రోగులు వైద్య అధికారుల కోసం ఎదురుచూపులు






**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యం అందని ద్రాక్షగా మారింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో రోగులు పడరానిపాట్లు పడుతూ అష్ట కష్టాలు పడుతున్నారు పది గంటలు దాటినా సిబ్బందిపత్తాలేరుడాక్టర్ల కోసం రోగులపడిగాపులు కాస్తున్నారు గంటల పాటు తల్లిడిల్లిన బాధితులు ఆస్పత్రిలో సిబ్బంది సమయపాలన పాటించకపోవటంతో రోగులు నానా అవస్తలు పడిన సంఘటన చందోలు పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలాఉన్నాయిచందాలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి అనేక గ్రామాల నుంచి రోగులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు గురువారం గ్రామంలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ మహిళా కూలీ చేతికి తీవ్ర గాయమైంది దీంతో ఆమెను హుటాహుటిన సిబ్బంది ఉదయం 8 గంటలకు స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటి నుంచి ఆమె వైద్యుల కోసం 10.30 వరకు వేచి చూసినా డాక్టర్ల జాడ కనిపించలేదు గతంలో గ్రామానికి చెందిన వెంకటేశం అనే వ్యక్తికి ఓ ప్రమాదంలో చేతికి గాయమైంది. దీంతో ఆయన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చినా వైద్యులు అడ్రస్సే లేరు వైద్యది అధికారుల సమయపాలన నిర్లక్ష్య తీరుపై బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు డిఎం హెచ్ ఓ కఠిన చర్యలు తీసుకోవాలని పరిసర గ్రామాల ప్రజలు రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అటు అధికారులు ఇటు సిబ్బంది ప్రతిరోజూ ఇదే తంతు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందనంగా వైద్య అధికారుల తీరు ప్రజలకు శాపంగా మారింది అని చెప్పవచ్చు

## పాతాళగంగ స్నాన ఘట్టాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పరిశీలన



**శ్రీశైలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం పాతాళగంగ వద్ద ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలను గురువారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. స్నాన ఘట్టాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉన్నాయా, రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉందా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. దుస్తులు మార్చుకునే గదులు శుభ్రంగా ఉంచుతున్నారా ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారా అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నియమించిన గజ ఈతగాళ్లు (లైఫ్ గార్డులు) ఎంతమంది ఉన్నారు, వారు విధుల్లో నిరంతరం అందుబాటులో ఉన్నారా అనే విషయంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం అవసరమైన భద్రతా ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన వాతావరణంలో సురక్షితంగా స్నానాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం విధుల్లో ఉండి పరిశుభ్రతను కాపాడాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా సమన్వయంతో పనిచేసి, అన్ని మౌలిక సదుపాయాలను పర్యవేక్షిస్తూ ఉండాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

## కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు

### దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో దేవనకొండలో భారీ ర్యాలీ ,బహిరంగ సభ...



**దేవనకొండ ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కార్మిక, రైతు, కూలీల ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్ సంస్థలకు లాభాలు పెంచడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కష్టపడుతున్నాయని పేదలను కొట్టి పెద్దలకు విందు భోజనం పెడుతున్నారని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్ లు పేర్కొన్నారు. గురువారం దేశవ్యాప్తంగా దుర్మార్గమైన లేబర్ కోడ్ల రద్దు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కాపాడుకునేందుకు, కనీస వేతనాలు, రైతుల గిట్టుబాటు ధరలపై, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి బస్టాండ్ వరకు కార్మికులు, కూలీలు, రైతులు, స్కీమ్ వర్కర్ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక ,రైతుల వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక బస్టాండులో కార్మిక సంఘం నాయకులు నరసారావు, అశోక్ ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, శ్రమశక్తిని, ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నాయని అన్నారు. మతం పేరుతో, కులం పేరుతో, ప్రాంతీయం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టి ప్రజా సమస్యలను పక్కదో పట్టిస్తున్నాయని ఆరోపించారు. అవకాశవాద ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు అందరూ సిద్ధం కావాలని పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావడం వల్ల కార్మికుల హక్కులకు భంగం వాటిల్లుతుందని, సమ్మె చేసే హక్కు, వేతనాలు పెంచాలని, భేరసారాల హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, పనిగంటలు ఎనిమిది నుండి 12 గంటలకు పెంచడం పై, ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులకు హక్కులు లేకుండా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్పే ప్రయత్నం ఆపాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లైన ఆశ, అంగన్వాడీ, గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. అసంఘటితరంగా కార్మికులైన ఆటో, హమాలీ, స్ట్రీట్ వెండర్స్, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీల లకు సమగ్ర కార్మిక సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ఉద్యమ తీవ్రతను తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కూలీలు, కార్మిక, రైతు, యువజన , విద్యార్థి సంఘాల నాయకులు మాధవ కృష్ణ, మహబూబ్ బాషా, బజారి, కందప్ప ,రాజశేఖర్, కృష్ణ, భాస్కర్, బడే సాహెబ్, కెపి రాముడు సుధాకర్ రవీంద్ర, మహీంద్రా, నాగేంద్ర, రాజన్న, బలరాముడు, సూరి ,అనిల్, నాగరాజు , జ్యోతిలక్ష్మి, మాభూన్నీ,లక్ష్మీదేవి సరోజ మంగమ్మ, విజయలక్ష్మి, తులసి, రాధా, మీనా, వెంకటలక్ష్మి,యూసుఫ్, వీరేంద్ర, ,కృష్ణ, భాస్కర్, దుబ్బన్న, నరేష్, రాముడు, భాష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్లో టెలికాం సేవలపై సమీక్ష

### భక్తులకు నిరంతర ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి -- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**శ్రీశైలం శ్రీశైలం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, కమ్యూనికేషన్ సేవలు అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులను సూచించారు. గురువారం శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గారితో కలిసి బిఎస్ఎన్ఎల్ అధికారులు, వివిధ సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులు, ఫైబర్ నెట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు, మూడు రోజుల్లో సుమారు మూడు లక్షల మంది భక్తులు శ్రీశైలానికి రానున్న నేపథ్యంలో, ఫోన్ కాల్స్ మరియు ఇంటర్నెట్ వినియోగం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని... భక్తులకు ఎటువంటి సిగ్నల్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రద్దీ ప్రాంతాలు, క్యూలైన్లు, దేవస్థానం పరిసరాలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి మార్గాలలో సిగ్నల్ ఫ్రీక్వెన్సీని పెంచి అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. తాత్కాలిక మొబైల్ టవర్లు (మొబైల్ బూస్టర్ యూనిట్లు) ఏర్పాటు చేయడం, ప్రస్తుత టవర్ల సామర్థ్యాన్ని పెంపొందించడం, ఫైబర్ నెట్ కనెక్షన్లను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి కాల్ డ్రాప్స్, నెట్వర్క్ జామ్ సమస్యలు లేకుండా 24 గంటల మానిటరింగ్ వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యం దృష్ట్యా సేవలలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ఏ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని టెలికాం సంస్థల ప్రతినిధులకు కలెక్టర్ స్పష్టం చేసారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గారు మాట్లాడుతూ, అత్యవసర సేవలు, పోలీస్ కంట్రోల్ రూమ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యల సమన్వయం కోసం నిరంతర కమ్యూనికేషన్ అత్యంత కీలకమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో దేవస్థానం అధికారులు, టెలికాం విభాగ సిబ్బంది, ఫైబర్ నెట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శెభాష్ చిన్న బోయలపల్లి చిన్నారి శివ లక్ష్మీ

### స్టేట్ స్కూల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి శివ లక్ష్మీనీ సత్కరించిన ఎంఈఓలు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని యంపిపియస్ చిన్నబోయలపల్లి పాఠశాలలో 75 రోజుల ఎఫ్ ఎల్ ఎన్ తరగతులు చక్కగా నిర్వహిస్తూ గౌరవ అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి గారి వెబెక్స్(జూమ్ మీటింగ్)కార్యక్రమంలో చక్కటి ప్రతిభాపాటవాలతో విద్యార్థులకు బాగా తర్ఫీదు నిచ్చి న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంచన ని ,చక్కగా ఉచ్ఛారణా దోషాలు లేకుండా తెలుగు , ఇంగ్లీష్ లలో చదవటం, లెక్కలు సామర్థ్యాల తో పాటు సాంఘిక అంశాలపట్ల అవగాహనతో గౌరవ ఎ డి సుబ్బారెడ్డి చే శభాష్ అనిపించుకున్న చిన్నారి శివలక్ష్మిని -మరియు చిన్నారి తల్లి దండ్రులను(చిన్న వెంకటేశ్వర్లు , అచ్చుమ్మ)యంఇఓ లు శ్రీ ఆంజనేయులు మరియు శ్రీ మల్లూ నాయక్ లు సన్మానించి స్వీట్లు , మొమెంటో , చిన్నారి కి దుస్తుల బహూకరణ చేశారు. యంఇఓ పి ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లలకు సాధారణంగా భయం ,బెరుకు వుంటాయనీ ఉపాధ్యాయులు వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించి చక్కగా మాట్లాడే నైపుణ్యం పెంపొందించాలనీ , విద్యార్థులు విషయాలను బట్టీ పెట్టటం కాకుండా అవగాహన తో నేర్చుకునే విధంగా తర్ఫీదు నివ్వాలని , అలాంటి పిల్లలు మంచి ఆలోచనా ధోరణితో చదువగలుగుతారనీ చిన్నారి శివలక్ష్మీ వెబెక్స్ లో చాలా సృజనాత్మకత తో చక్కని సమాధానాలతో అందరిచే ప్రశంశించబడుతుందనీ, ముఖ్యంగా గౌరవ ఏడి సుబ్బారెడ్డి అభినందించడం గొప్ప వరమని అలా చక్కగా మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయురాలు శ్రీమతి కాంచన గారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థులు 100 % స్కై లో వుండేలా తర్ఫీదునివ్వాలన్నారు. మరో యంఇఓ శ్రీ మల్లూ నాయక్ గ మాట్లాడుతూ ఏవిషయం కూడా తేలికగా తీసుకోకుండా కష్టపడితే ఫలితం బాగుంటుందనీ , ఎఫ్ ఎల్ ఎన్ తరగతులు టైం టేబుల్ ప్రకారం నిర్వహించి మండలంలో అందరూ ఇలా శివలక్ష్మి లాగా తయారు కావాలనీ ఉపాధ్యాయులు ఆవిధంగా కృషిచేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యంఇఓ లతో పాటు ఉపాధ్యాయులు మానస, రేణుక శివ లక్ష్మీ తల్లితండ్రులు చిన్న వెంకటేశ్వర్లు, అచ్చుమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసేంతవరకు పోరాడుతాం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కే యం రఫీ




**యర్రగొండపాలెం ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** లేబర్ కోడ్ రద్దు, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కై దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో భాగంగా యర్రగొండపాలెం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం రఫీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకంగా కార్పొరేట్లకు బానిసలు గా తయారు చేసే 4 లేబర్ కోడ్స్ లను రద్దు చేసేంతవరకు కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తాయని అన్నారు. స్వతంత్రం ముందు తర్వాత నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావడం కార్మిక వర్గాన్ని ఉరి తీయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క కార్మిక వర్గానికి వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కీం వర్కర్లు రోడ్లపై కొచ్చి ఆందోళన చేశారని ఇప్పటికైనా సరే కూటమి ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా అయినా కార్మికులకు వేతనాలు పెంచుతూ ప్రకటన చేయాలని అన్నారు. లేనిపక్షంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చలో అసెంబ్లీ నిర్వహిస్తామని అన్నారు. అసంఘటిత కార్మికులైన బిల్డింగ్ ,ఆటో, ముఠా, కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. ఎన్నికల అప్పుడు సిపిఎస్ రద్దు చేస్తానని అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్ రద్దు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, పిఆర్సి కమిషన్ వేయకుండా ఉద్యోగుల కార్మికులను అవమాన పరుస్తున్నారని అన్నారు. ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కారం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందినయని అందుకు నిదర్శనం దేశవ్యాప్తంగా ఈరోజు జరిగిన జాతీయ సమ్మె అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎస్ కే అమీర్ భాష, టి సత్యనారాయణ, అంగన్వాడి యూనియన్ నాయకులు మల్లీశ్వరి, సుభాషిని , రామకుమారి, సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రవణమ్మ సివిల్స్ సప్లై ముఠా నాయకులు బాల కాశయ్య, రవి, నారాయణ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం వ్యవస్థాపక దినోత్సవం...!!

### ఏ.ఐ.పి.డబ్ల్యూ.ఏ ఆధ్వర్యంలో...!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ అనుబంధ సంఘం (ఏ.ఐ.పి.డబ్ల్యూ.ఏ) అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్.బి.బి,బి. లక్ష్మీదేవి ఆధ్వర్యంలో వాల్మీకి నగర్లో బి.సునీత అధ్యక్షత వహించారు. ఎస్బిబి జెండా ఆవిష్కరించారు. ఏ.బీ.ఎం పాలెంలో లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. ఇందిరానగర్ కాలనీలలో కాటే పోగు. మరియమ్మ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు ఎస్.బీ.బీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్ని రకాల హక్కుల పోరాటాలపై ప్రధానంగా జీవించే హక్కు పై పోరాడాలని ఎందుకంటే ఈ రోజుల్లో కుదించకపోతున్న పాలనలో విద్య ఉన్న ఉపాధి రంగాలు ప్రభుత్వ పరిశ్రమలు ప్రభుత్వ ఉద్యోగాలు ప్రైవేటు పరం చేయడం వలన మహిళలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ఇంటా బయట ఎక్కడ కూడా మహిళలకు రక్షణ లేదని మద్యం ఆదాయం ద్వారా సంపాదించి సూపర్ సిక్స్ అమలు చేయాలని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్లో మధ్యప్రదేశ్గా చేసి ప్రజలను బానిస చేశారన్నారు. దీనివలన రాష్ట్రంలో మద్యము గంజాయి డ్రగ్స్ విపరీతంగా సేవించి యువత చెడు మార్గం పడుతుందన్నారు. ఇంత జరుగుతున్న పోలీస్ వ్యవస్థ నిర్మూలించే పరిస్థితి లేదన్నారు. అదే విధంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు ప్రతి నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఇంటి స్థలాలతో పాటు కొత్త ఇల్లు మంజూరు చేస్తామని కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి నేటికీని హామీ అమలు చేయలేదన్నారు. వీటి సాధనకై మహిళల హక్కుల రక్షణకై మహిళల జరుగుతున్న హింసకు దాడులకు ప్రతిఘటించి ప్రగతిశీల మహిళా సంఘం చేస్తున్న ఉద్యమాలకు మహిళలు కదిలి రావాలని పోరాటల స్ఫూర్తితో ప్రభుత్వాల మెడలు ఉంచి మన హక్కులు సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యు నాయకురాలుచురిబి సంఘీ భావం తెలియజేయడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలోమహిళా సంఘం నాయకురాలువి. నాగేంద్రమ్మ,ఎస్. ముత్తు,జాబి బి,గీతాంజలి,బి. మద్దమ్మ,రత్నమ్మ,కాశమ్మ,ఖాజాబీ,మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 13-02-2026

## జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 (2వ ఎడిషన్) ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్--2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, తీంశీ వీణ, తహసిల్దార్ జనార్ధన్, జూం మెప్మ , కోచ్,లు, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

## మార్చిలో మండల పరిషత్ ఎన్నికలు



**ఆలేరు ఫిబ్రవరి 12. (అఖండభూమి న్యూస్):** మార్చి మాసంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ లకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. బుధవారం నాడు జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తున్నాయని వివిధ సర్వేలు ప్రకటించడంతో అదే జోష్ ను కొనసాగించేందుకు ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మండల, జిల్లా పరిషత్తుల ఎన్నికలు పూర్తయి. పాలకవర్గాలు ఏర్పడితే కేంద్రం నుండి రావలసిన నిధులు వచ్చేందుకు అవకాశాలు ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సకాలంలో ఎన్నికలు పూర్తికాకుంటే మండల, జిల్లా పరిషత్తులకు కేంద్రం నుండి 450 కోట్ల నిధులు మునిగిపోయే ప్రమాదం ఉందని కాబట్టి సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వ యోజన. అందుకే పరిషత్ ఎన్నికలు త్వరితగతిన నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది....

## పత్తిపాటిని సన్మానించిన కరణం బ్రహ్మండం సంఘం నాయకులు



**తుర్కపల్లి ఫిబ్రవరి 12.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన ఆలేరు మాజీ వ్యవయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ప్రముఖ కవయిత్రి పత్తిపాటి మంజుల సమకాలీన సామాజిక అంశాలపై, మానవీయ విలువలపై, ప్రస్తుత సామాజిక రుగ్మతలపై అనేక కవితలు రచించి, సమాజ అభివృద్ధి కోసం చేస్తున్న సేవలను గుర్తించి హైదరాబాదులో కరణం బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన సేవలను గుర్తించి, తనను సన్మానించడం సంతోషకరంగా ఉందని అన్నారు. తాను చేస్తున్న కృషిని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ సన్మానం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు....

## అంబేద్కర్ చౌరస్తాలో లేబర్ కోడ్ పత్రాలను దానవం చేసిన సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక



**బెల్లంపల్లి ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన 4లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా గురువారం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బెల్లంపల్లి సింగరేణి సివిక్,సివిల్ విభాగంలో విధులు బహిష్కరించి నిరసన చేపట్టి అంబేద్కర్ చౌరస్తాలో నాలుగు లేబర్ కోడ్ పత్రాలను దహనం చేసిన ఐఎఫ్టీయూ కార్మిక సంఘాల ఐక్యవేదిక.జరుగుతున్న దేశవస్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఐఎఫ్టియు, కార్మిక సంఘాల ఐక్యవేదిక నిరసన కార్యక్రమం చేపట్టింది.కార్మిక హక్కులను ఉద్యోగ భద్రతను హరించే నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేసినారు.కార్పొరేట్లకు దేశ పారిశ్రామిక రంగాన్ని కట్టబెట్టడానికి అడ్డంకిగా ఉన్నాయని కార్పొరేట్ల ప్రయోజనాలు నెరవేర్చాలంటే 29 చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి అమలు చేయుటకు పూనుకున్నది. ఇప్పటికే దేశంలోని పారిశ్రామిక రంగం పూర్తిగా ప్రైవేటు కార్పొరేటు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ గుప్పెట్లోకి వెళ్లిపోయిందని అన్నారు.దేశ ప్రజలు కార్మికులు రైతుల కంటే కూడా కార్పొరేట్,అమెరికా సామ్రాజ్యవాద అనుకూల విధానాలే నరేంద్ర మోడీ దేశభక్తిగా భావిస్తున్నారని కార్మిక సంఘాలు ధ్వజమెత్తాయి. అమెరికాతో కుదుర్చుకున్న ట్రేడ్ డీల్ (తాత్కాలిక వ్యాపార ఒప్పందం) మోడీ చేసుకున్నారని అన్నారు.వ్యాపార ఒప్పందం వలన చౌకగా దొరికే రష్యా చమురు కంటే,తాను ఆక్రమించుకున్న వెనిజులా నుంచి అధిక ధరకు తమరు దిగుమతి చేసుకునే ఒప్పందం, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు రేపు భారతదేశ ప్రజలకు విపరీత ధరల భారాన్ని మోప నున్నాయని,ఈ అధిక ధరల భారం ఇప్పటికే సామాన్య మధ్యతరగతి ఉద్యోగ జీవులను,నిజ వేతనాలు పడిపోయి ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు.నరేంద్ర మోడీ కార్మిక ప్రజా రైతాంగ వ్యతిరేక విధానాలను తరిమికొట్టడానికి ఈ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని కార్మికులు ప్రజలు రైతాంగం పోరాడి నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోడ్లను, అమెరికాతో చేసుకున్న వ్యాపార ఒప్పందాన్ని రద్దు చేసుకునే వరకు పోరాడాలని కార్మికులకు కర్షకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు,సమ్మెలో పాల్గొన్న కార్మికులకు విప్లవ జట్టజ్జెలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.చాంద్ పాష,జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్,పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు చరణ్,టీ ఎన్ టీ యూ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.మని రామ్ సింగ్,గైని.తిరుపతి,బొల్లు. మల్లయ్య,పుల్లూరి పోశం,టి యు సి ఐ, నాయకులు, శంకర్, రాజ్ కుమార్, ఎస్ జి కె ఎస్, కన్వీనర్ అంబాల మహేందర్, ఎన్నం శంకర్,టి ఎస్ యు ఎస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు,నీరటి రాజన్న,సఎస్ సీ సీ డబ్ల్యూ యూ, ఐ ఎఫ్ టీ యూ శ్యామ్,కృష్ణవేణి,వెంకటి, కొమురయ్య,శ్రీనివాస్,గణేష్,చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు...

## మా ఊరి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సారు, మాగోడు పట్టించుకోరు.

డోర్ పల్లిలో తాగునీటి కష్టాలు పట్టించుకోని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి.

జాడి దిలీప్ కుమార్ కొమురంభీం జిల్లా ఇంచార్జి ప్రతినిధి.



**డోర్ పల్లి ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** కొముురంభీం, ఆసిఫాబాద్ జిల్లా లో నంబర్ వన్ నియోజకవర్గం సిర్పూర్ టీ.సిర్పూర్ టి : మండలం డోర్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 4వ వార్డులో గత 15 రోజులుగా తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. వార్డులోని రాంటెకికి ఆనంద్ రావు ఇంటి ముందున్న ఏకైక మంచినీటి చేతి పంపు, బోరింగ్ పాడైపోవడంతో ప్రజలు త్రాగు నీటి కోసం నానా అవస్థలుపడుతు, నీటి కోసం అల్లాడిపోతున్నారు. ఈ బోరుపైనే దాదాపు 15 నుండి 20 కుటుంబాలు నిత్యం త్రాగు నీరు కోసం వాడుతు, దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. బోరు చెడి పోవడంతో ఎక్కడో వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు గ్రామ కార్యదర్శికి, గ్రామ సర్పంచ్ కు, బోరింగ్ పాడై పోయింది, ఇదే బోరింగ్ నీరు మేము నిత్యం త్రాగే నీరు, త్రాగు నీరు లేక ప్రజలు అవస్థలుపడుతున్నారు, కావున దయచేసి, ఈ బోరింగ్ బాగుచేయాలనీ పలు మార్లు విన్నవించినప్పటికీ, వారు మా గోడును పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పాలకులు, సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి, తక్షణమే యుద్ధ ప్రాతిపదికన బోరుకు మరమ్మతులు చేయించి తమ దాహార్తిని తీర్చాలని 4వ వార్డు ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన బాట పడతామని వారు హెచ్చరిస్తున్నారు.

# భావోద్వేగాల మధ్య జేసీ విద్యార్థులకు ఘన వీడ్కోలు

మహమ్మదాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్సాహభరిత ఫేర్‌వెల్ వేడుక -- విద్యార్థులకు ఉన్నత లక్ష్యాల సాధనపై ప్రముఖుల సందేశం





**మహమ్మదాబాద్, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** మహమ్మదాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా టెంట్ ఏర్పాటు చేసి నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, భావోద్వేగపూరితంగా సాగింది. విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కళాశాల వాతావరణం విద్యార్థుల నవ్వులు, జ్ఞాపకాలతో నిండిపోయింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. భీంరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదివిన విద్యార్థులు తమ కృషితో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్య అనేది జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధమని, పట్టుదలతో చదువుకుంటే ఎలాంటి లక్ష్యాలైనా సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు కళాశాల పేరు ప్రతిష్టలను మరింత పెంచేలా తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. మండల విద్యాధికారి (ఎంఈఓ) రాజు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. విద్య మాత్రమే వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుందని, సమాజంలో గౌరవం సంపాదించడానికి క్రమశిక్షణతో కూడిన చదువు అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో కృషి చేస్తే దేశ స్థాయిలో ప్రతిభ చాటవచ్చని తెలిపారు. హెచ్.ఎం పాండురంగారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ అలవర్చుకుని ముందుకు సాగాలని సూచించారు. చదువు ద్వారా మాత్రమే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికి ఎప్పటికప్పుడు మార్గనిర్దేశనం చేస్తారని, విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. వీడ్కోలు వేడుకలో భాగంగా షష్ట్యాబ్ది స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తుకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యక్షుడు రాంరెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కార్యదర్శి విజయానంద్ రెడ్డి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని పోటీ ప్రపంచంలో నిలబడాలని సూచించారు. మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌తో పాటు గ్రామ పెద్దలు కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు ఆశీర్వాదాలు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు తమ రెండేళ్ల విద్యా ప్రయాణంలో ఎదురైన అనుభవాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో గడిపిన మధుర క్షణాలను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో గడిపిన అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ అనుభూతులను పంచుకుంటూ కళాశాలలో పొందిన విద్య, విలువలు జీవితాంతం మార్గదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాటలు, నృత్యాలు, వినోద కార్యక్రమాలతో సభ సందడిగా మారింది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి ఉపాధ్యాయులు, అతిథులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాషా సర్ ఆధ్వర్యంలో రఘునందన్, వెంకటయ్య, అల్తాఫ్, విజయ్ భాస్కర్, వరుణ్ రాజ్, అంజలి, వరలక్ష్మి, ముంతాజ్, మహబూబ్, మురళిధర్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల సిబ్బంది కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.

# కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ర్యాలీలు, బాణాసంచా, డీజేలకు నో... సెక్షన్ 144 అమలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్. ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** వికారాబాద్ జిల్లా మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ వెల్లడించారు. జిల్లాలోని నాలుగు మునిసిపల్ పట్టణాల్లో ఓట్ల లెక్కింపు కార్యక్రమం నిర్వహించబడుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం, డీజే సౌండ్ సిస్టమ్‌లు వినియోగించడం పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కూడా ప్రజలు సంయమనం పాటించాలని, భావోద్వేగాలకు లోనై చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో నిర్దిష్ట పరిధిలో సీఆర్‌పీసీ సెక్షన్ 144 అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ నిబంధన అమలులో ఉన్న సమయంలో ఐదుగురికి మించి గుమికూడడం, నినాదాలు చేయడం, లౌడ్ స్పీకర్లు, డీజేలు, సౌండ్ బాక్స్‌లు లేదా ఇతర శబ్ద విస్తరణ పరికరాల వినియోగం పూర్తిగా నిషేధమని తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వివరించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని, అనుమానాస్పద కదలికలను గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సున్నిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను మోహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, డీజే యజమానులు, ఈవెంట్ నిర్వాహకులు మరియు వారి అనుచరులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# భద్రగిరిలో కార్మిక సమ్మె సక్సెస్...

- మోడీ సర్కార్ దిగి వచ్చేంతవరకు ఐక్య పోరాటాలను కొనసాగిస్తాం
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్
- లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలి...
- సిఐటియు సీనియర్ నాయకులు ఎం. బి నర్సారెడ్డి
- కార్మికుల పోరాటానికి ప్రభుత్వాలు దిగిరాక తప్పదు...
- ఏఐటీయూసీ నాయకులు శివాజీ
- కార్మికుల సార్వత్రిక సమ్మెకు టీఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు...
- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్
- కార్మిక సమ్మెతో స్తంభించిపోయిన భద్రాద్రి...






**భద్రాచలం, ఫిబ్రవరి 12 (అఖండ భూమి న్యూస్):** 44 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు మరణ శాసనాన్ని రాయాలని చూస్తున్న మోడీ నీ గద్దె దించే వరకు కార్మిక కర్షక ఐక్య పోరాటాలు ఆగవని మోడీ నిరంకుశ విధానాలపై కార్మికులకు ఉన్న వ్యతిరేకత దేశవ్యాప్త సమ్మెతో మరోసారి ప్రపంచానికి తెలిసిందని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ స్పష్టం చేశారు.దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మె భద్రాచలం పట్టణంలో విజయవంతమైంది సమ్మెతో అన్ని కార్మిక వాడలతోపాటు కార్మిక అడ్డాలు నిర్మానుషంగా మారాయి భవన నిర్మాణ కార్మికులతో పాటు స్కీం వర్కర్లైన ఆశ,అంగన్వాడి, మధ్యాహ్న భోజన,ప్రభుత్వ శానిటేషన్ గ్రామపంచాయతీ కార్మికుల తో పాటు జిసిసి హమాలి,బజారు హమాలి,ఇతర ముఠా సంఘాలు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనటమే కాకుండా పెద్ద సంఖ్యలో భద్రాచలం పట్టణ పురవీధులలో కార్మిక ప్రదర్శన నిర్వహించి సమ్మెను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలగాని రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఏ.జె రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టిన నాటినుండి ఒక్కొక్కటిగా కార్మిక హక్కులను కాలరాస్తూ చివరి అస్త్రంగా కార్మిక చట్టాలను సైతం రద్దు చేశారని అన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అమల్లోకి తీసుకురావాలని ఇప్పటికే రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేస్తూ 12 గంటల పని విధానాన్ని తీసుకురావటమే కాకుండా కార్మికులను విభజించి పాలించే విధంగా యూనియన్లు పెట్టే అవకాశాన్ని కూడా లేకుండా మోదీ సర్కార్ నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎత్తి వేసిన కార్మిక చట్టాలను పునర్దించాలని ఏ.జే రమేష్ డిమాండ్ చేశారు.మోడీ సర్కార్ దిగివచ్చేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలను కొనసాగిస్తామని ఈ సమ్మెతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరవకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

**- ఉపాధి హామీ చట్టాన్ని పునర్దించాలి....**

**- సిఐటియు సీనియర్ నాయకులు ఎం.బి. నర్సారెడ్డి**

2004లో యూపీఏ వన్ ప్రభుత్వంలో వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యేమియం చేస్తూ వి జి రామ్ జి బిల్లుని తీసుకువచ్చి ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిస్తున్నారని సిఐటియు నాయకులు ఎం.బి నర్సారెడ్డి అన్నారు.విత్తన చట్ట సవరణ బిల్లుతో పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా విదేశీ విత్తనాలను బలవంతంగా మన రైతులకు అంటకంటే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు చిన్న రైతులు పట్టణాలలో సంఘటిత అసంఘటిత కార్మికులు ఏకకాలంలో రోడ్డున పడేస్తే మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సార్వత్రిక సమ్మెతో ప్రభుత్వం దిగిరాకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేయాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు.

**- కార్మికుల పోరాటాలకు ప్రభుత్వం దిగిరాక తప్పదు...**

**- ఏఐటీయూసీ కార్యదర్శి మా రెడ్డి శివాజీ**

కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు మనుగడ సాధించిన చరిత్ర లేదని కార్మికుల పోరాటాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని ఏఐటియుసి భద్రాచలం పట్టణ కార్యదర్శి మా రెడ్డి శివాజీ అన్నారు.జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఒక తాటిపైకి వచ్చి సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నాయని అన్నారు. కార్మికులకు మరణ శాషానాలుగా నిలుస్తున్న కోడ్లను రద్దు చేసేంతవరకు ఏఐటీయూసీ పోరాటాలలో భాగస్వామి అవుతుందని శివాజీ స్పష్టం చేశారు.

**- కార్మికుల సార్వత్రిక సమ్మెకు టీఎస్ యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు.....**

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసించే విద్యార్థులు దిగువ మధ్య తరగతికి చెందిన కుటుంబాల నుండే వస్తుంటారని దిగువ మద్దతు తరగతి కుటుంబాలంటేనే కార్మిక కుటుంబాలని అటువంటి కార్మిక కుటుంబాలను రోడ్డు మీద పడేసే మోడీ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ తెలిపారు. కార్మికులు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి మాట్లాడారు. నూతన కార్మిక కోడ్ల తో కార్మిక కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతుంటాయని ఆ ప్రభావం ప్రభుత్వ విద్యపై కూడా పరోక్షంగా పడే ప్రమాదం ఉందని విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు వారి హక్కు సాధన కోసం చేసే పోరాటాలకు ఐక్య ఉపాధ్యాయ సంఘాలు ఎప్పుడు అండగా నిలుస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎర్రం శెట్టి వెంకట్ రామారావు, నకిరేకంటి నాగరాజు, ఎస్. అజయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు మునిగల శివ ప్రశాంత్, మాట్లాడగా భవన నిర్మాణ కార్మికులు గుమ్మడి నాగరాజు, కార్పెంటర్స్ యూనియన్ నాయకులు అనుగోజు మధుసూదనాచారి, అప్పారి రాము, ఎల్ఐసి ఏఓఐ నాయకులు అరవింద్, జోగారావు, మధ్యాహ్న భోజన కార్మికులు పిలక శివకుమారి, ఐకెపి వివో ఏ అధ్యక్ష కార్యదర్శులు చంద్ర లీల, వెంకటలక్ష్మి, అంగనవాడి అధ్యక్ష కార్యదర్శులు లలిత, ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ కార్మికులు గీత, మమత, తో పాటు జిసిసి చెన్నుపాటి గ్రామపంచాయతీ బజారుహమాలి రంగాల కార్మికులు తమ సంఘాల బ్యానర్లతో కార్మిక ప్రదర్శనలో పాల్గొన్నారు.



## సద్గురు సంత్ శ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లు విడుదల చేసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ.

**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 12 అఖండ భూమి న్యూస్ :** కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ లోని బంజారా సమాజ ధర్మగురు, క్రాంతికారి మహాయోగి సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల సందర్భంగా వాల్ పోస్టర్లను గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో ఘనంగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జి అజ్మీరా శ్యాంనాయక్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా, సమానత్వం, న్యాయం కోసం పోరాడిన మహనీయుడిగా నిలిచారని తెలిపారు. వారి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17 మంగళవారం రోజున ఆసిఫాబాద్ పట్టణంలోని ప్రేమల గార్డెన్‌లో 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బంజారా సమాజ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంజారా సమాజ పెద్దలు పాల్గొన్నారు.